స్థాపకులు : నెల్లూరు వెంకటరామకృష్ణయ్య

కీర్తిశేషులు : నెల్లూరు శ్రీరాములమ్మ

సమీక్షణము

సంపుటి : 77 సంచిక :22 2.6.2006 శుక్రవారం 12పేజీలు విడిపత్ర రూ.3.00

డి.ఆర్.ఉత్తమలో విందుల పసందు

- బర్త్‌డే పార్టీలు, ఎంగేజిమెంటు ఫంక్షన్లు, వివాహాలు తదితర శుభకార్యాలకు, కార్పొరేట్ మీటింగులు, సెమినార్లు, గెటోగెదర్లు మరియు కాన్ఫరెన్స్‌లకు అత్యాధునిక వసతులతో , అన్ని హంగులతో బాంక్వెట్ హాల్స్ (అన్ని రకముల ఎలక్ట్రానిక్ - సౌండ్, మ్యూజిక్, వీడియో పరికరములతో సహా)
- ప్రతి రోజూ వివిధ రకాల వెజ్&నాన్‌వెజ్ స్పెషల్ బఫే లంచ్ రూ.160/-లకే

మరిన్ని వసతులతో మీకు స్వాగతం పలికే

మీ డి.ఆర్.ఉత్తమ ★ ★ ★ హోటల్

D.R. UTTHAMA HOTEL

23/976, Dhandayudha Puram, Nellore - 3. Phones : 2317777 - 10 Lines

టీఆర్ఎస్‌కు సీమాంధ్ర కష్టే యత్నంలో సిఎం!

పిల్లికి చెలగాటం ఎలుకకు ప్రాణ సంకటం అన్నట్లుంది ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి టిఆర్ఎస్ పట్ల అనుసరిస్తున్న వైఖరి. టిఆర్ఎస్ అన్నా, ప్రత్యేక తెలంగాణా నినాదం అన్నా మొదట నుంచీ వైఎస్‌కు సరిపడని విషయాలు. శాసనసభ ఎన్నికల సమయంలోనే టిఆర్ ఎస్‌తో పొత్తును ఆయన వ్యతిరేకించారు. కానీ అప్పటి పిసిసి అధ్యక్షుడు డి.శ్రీనివాస్, ప్రస్తుత పిసిసి నేత కె.కేశవరావు, కాకాగా పిలువబడే జి.వెంకటస్వామి తదితరులంతా టిఆర్ఎస్ లేకుంటే, కాంగ్రెస్ గెలవడం కష్టం అని ఢిల్లీ పెద్దలకు నూరిపోయడంతో ముఖ్యమంత్రి మాట చెల్లుబాటు కాలేదు. అయితే ఆనాటి నుంచి ఆయన టిఆర్ఎస్‌ను ఒక కంట కనిపెట్టే వుంటున్నాడు. మునిసిపల్ ఎన్నికల నాటికి పార్టీలో తన మాటకు తిరుగులేని స్థాయి వచ్చింది కాబట్టి, ఢిల్లీ పెద్దల మాట వినించుకోకుండా టిఆర్ఎస్‌తో పొత్తు తెంపులు చేశాడు. తమతో కలవకుండా పోటీ చేస్తే తెలంగాణాలో కాంగ్రెస్ చాలా నష్టపోతుందని అప్పట్లో సోనియాగాంధీకి ఫిర్యాదు చేశాడు కెసిఆర్. అది జ్ఞప్తిలో వుంచుకుని ఒకరోజు విమానంలో కలిసి ప్రయాణం చేస్తున్నప్పుడు మునిసిపల్ ఎన్నికలలో టిఆర్ ఎస్ ఎన్ని స్థానాలు గెల్చుకున్నది అని అడిగారట సోనియా గాంధీ. దానికి వైఎస్ రెండు వేళ్లు చూపించాడట. అంటే, ఇరవై మునిసిపాలిటీలు వచ్చాయా... అన్నారట ఆమె. కాదు, రెండంటే రెండు అని నవ్వుతూ చెప్పాడట వైఎస్.

తమ పార్టీని తిరిగి లేవకుండా దెబ్బతీయడానికి సిఎం బహిరంగంగానే వ్యూహం రచిస్తున్నారన్న సంగతి కెసిఆర్‌కు తెలుసు. కానీ ఏమీ చేయలేని స్థితి ఆయనది. కేంద్రంలోనూ టిఆర్ఎస్ బ్లాక్ మెయిల్ రాజకీయాలు నడవని స్థితి వచ్చేసింది.

తెలంగాణా ఏర్పాటు విషయంలో తన మీద టిఆర్ఎస్ ఒత్తిడి పెరిగి పోతుందని సోనియాగాంధీ తనతో ప్రస్తావించినప్పుడు కూడా అదే ధోరణిలో, వారికి తెలంగాణాలో ఎంత మాత్రం బలం లేదు, తెలంగాణా ప్రజలు వారిని పట్టించుకోవడం లేదు, టిఆర్ఎస్ అడుగుతున్నది కాబట్టి తెలంగాణా ఇవ్వడం అంత మంచిది కాదు, వారి బలమెంతో మీకు అర్థం కావాలంటే రేపటి పంచాయతీ ఎన్నికల వరకు ఆగండి; నేను నిరూపించి చూపుతాను; ఆ తర్వాత మీ ఇష్టం అని చెప్పి వచ్చాడట ముఖ్యమంత్రి సోనియమ్మకు.

దానిని మనసులో పెట్టుకుని, పొమ్మనకుండా పొగ పెట్టే విద్యలో తనకున్న పరిజ్ఞానమంతటినీ టిఆర్ఎస్‌పై ప్రయోగిస్తున్నారాయన. పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్, టిఆర్ఎస్‌ల పొత్తుపై ఒక వైపు పిసిసి నేత కె.కేశవరావు, టిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌లు సమాలోచనలు, చర్చలు జరుపుతుంటే; మరొక ప్రక్క తెలంగాణా ప్రాంతం కాంగ్రెస్ ఎమ్మెల్యేలందరినీ పిలిపించి, ఎట్టి పరిస్థితులలోను టిఆర్ఎస్ అభ్యర్థి ఒక్కడు కూడా జడ్పీటీసి స్థానాలలో గెలవకూడదు; అందుకు మీకేమి కావాలో అడగండి అని ఆదేశాలిస్తున్నాడు ముఖ్యమంత్రి. టిఆర్ఎస్‌తో పొత్తుకు జిల్లా స్థాయిలో మీరు ఎట్టి పరిస్థితులలోను ఒప్పుకోకూడదు; ఒక వేళ తప్పనిసరి పరిస్థితులలో పొత్తు అనివార్యమైతే, వారి అభ్యర్థులు ఎక్కడా గెలవకుండా చూసే బాధ్యత మీదే. అసలు వారికి జడ్పీటీసి స్థానాలలో నిలబడడానికి అభ్యర్థులు దొరకకుండా చూడండి అని స్పష్టంగా ఆదేశించారట ఆయన. పిసిసి స్థాయిలో జరిగే పొత్తు చర్చలు కేవలం నాటకం మాత్రమే అని కూడా చెప్పాడట.

ఈ వార్త బయ టకు వచ్చినప్పటి నుంచి కెసిఆర్ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుక వలె తయారైంది. ముఖ్యమంత్రిని ఏమీ అనలేని దుస్థితి ఆయనది. ఆయన పార్టీ పరిస్థితి అత్యంత దయనీయంగా వున్న సమయం ఇది. కేంద్రంలో తమ బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు నడవని స్థితి వచ్చేసింది. రాష్ట్రంలో రాజశేఖరరెడ్డి ఒక పథకం ప్రకారం తమ పార్టీని నిర్వీర్యం చేస్తున్నాడు. తమ ఎమ్మెల్యేలను మచ్చిక చేసుకుని, ఆయా నియోజక వర్గాలలో టిఆర్ఎస్ ఉనికి కూడా లేకుండా చేసి పారేస్తున్నాడు. టిఆర్ఎస్ కార్యకర్తలు దిక్కు దివానం లేని అనాథలుగా పడిపుండవలసి వస్తున్నది. తమ పార్టీని తిరిగి లేవకుండా దెబ్బ తీయడానికి ముఖ్యమంత్రి బహిరంగంగానే వ్యూహం రచిస్తున్నారన్న సంగతి కెసిఆర్‌కు తెలుసు. కానీ ఏమీ చేయలేని దుస్థితి. ఆయన వ్యూహాలు పిల్లికి చెలగాటం, ఎలుకకు ప్రాణ సంకటంగా నడుస్తున్నాయి. అట్లని, ఇప్పుడు కాంగ్రెస్ మీద కానీ, వైఎస్ మీద కానీ ప్రత్యక్ష యుద్ధానికి దిగితే, తమ పార్టీ పూర్తిగా చచ్చిపోతుందన్న భయంతో అల్లాడి పోతున్నారాయన. ఆ ఆందోళన, భవిష్యత్తులేదనే నిరాశ దిగువ స్థాయి కార్యకర్తలకు కూడా వ్యాపించి పోయింది.

బంజారాహిల్స్‌లోని టిఆర్ఎస్ కార్యాలయానికి వెళ్తే, శ్మశాన నిశ్శబ్దం తాండవిస్తున్నది. ఒక్కరి ముఖంలోనూ జీవకళ లేదు. ఇది వరకు పత్రికల వారు ఎక్కడ వున్నారా అని వెతుక్కుంటూ వెళ్లి ఏదో ఒకటి చెప్పేవారు. ఇప్పుడు విలేక

తొరవ 7వ పేజీలో

ముఖ్యమంత్రి మనస్తాపం

ఐఎఎస్, గ్రూప్-1 అధికారుల విషయంలో తాను కేవలం సమర్థత, విధేయతలను మాత్రమే పరిగణనలోకి తీసుకుని బాధ్యతలు అప్పచెప్తున్నప్పటికీ, తనపై అనవసరంగా కులం బురద చల్లుతున్నారని ఆవేదన చెందుతున్నారు ముఖ్యమంత్రి. చంద్రబాబు హయాంలో ఆయన పట్ల వీర విధేయత ప్రదర్శించిన అధికారులు కొందరు ఒక వర్గంగా ఏర్పడి తనపై లేనిపోని దుష్ప్రచారాలు చేస్తున్నారని; తన పట్ల శత్రుత్వం పెంచే ప్రయత్నం చేస్తున్నారని వాపోతున్నారాయన.

కడప జిల్లా కలెక్టర్‌గా ఎమ్మీ కృష్ణ బాబును నియమించడంపై ఆ జిల్లా కాంగ్రెస్ వాదులందరూ అభ్యంతరం చెప్పడంతో తన మనసులోని ఆవేదనను బయట పెట్టారు ముఖ్యమంత్రి. తెలుగు దేశం హయాంలో ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా పనిచేశాడు కృష్ణబాబు. చంద్రబాబు తమ బంధువు అని చెప్పుకోవడంతో పాటు, తెలుగుదేశం కార్యకర్తగా పని

తొరవ 7వ పేజీలో

ఒంగోలు రభస

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా తమ జిల్లాలో తమ మాటను ఏ అధికారి కూడా ఖాతరు చేయడం లేదని ప్రకాశం జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తీవ్రమైన అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వీరి కోపమంతా ఆ జిల్లా కలెక్టర్ ఉదయలక్ష్మి మీద కేంద్రీకృతం కావడం ఒక విశేషమైతే; ఆ అసంతృప్త ఎమ్మెల్యేల బృందానికి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని వాసు నాయకత్వం వహించడం మరీ చెప్పుకోదగిన విశేషం. ఉదయలక్ష్మి తమ మాట వినడం లేదని; ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం అయితే తమను లెక్కే చేయడం లేదని వీరి ఆవేదన. వీరి ద్వరినీ మార్చాలని వాసు నేతృత్వంలో ఎమ్మెల్యేలందరూ ముఖ్యమంత్రిని కలిసి విన్నవించారు. వారి ఆవేదనంతటినీ సావధానంగా ఆలకించిన ముఖ్యమంత్రి, మంత్రి రోశయ్య గారితో మాట్లాడి రండి అని చెప్పి పంపించారట.

ముఖ్యమంత్రి చెప్పాడని రోశయ్య గారి ఇంటికి వెళ్లిన జిల్లా ఎమ్మెల్యేలకు

తొరవ 7వ పేజీలో

చరిత్రలో చిరస్థాయిగా నిలచిన ఎవరెస్ట్ 20 సంవత్సరాలుగా లక్షలకు శ్వాసగా

SSC లో అద్భుతం

564 548 535 512



V.Nikhilesh Reddy H.T.No:0477538



M.V.Sukesh H.T.No:0478369



B.Raghu Kishore H.T.No:0478367



Sd.Sadiqa H.T.No:0477808

ఎదగడంలో ఎనలేని చైతన్యం!

కలలు నెరవేర్చడమొక శాశ్వత గుణం ఇదీ రెండు దశాబ్దాల పయనం

20 సం॥ నిండిన సందర్భంగా ఈ సంవత్సరం మాత్రం డొనేషన్లు లేవు



564

T	97	M	98
H	90	Sci	89
E	98	SS	97

వేలమూరు నిఖిలేష్‌రెడ్డి

మ్యాథ్స్‌లో 100/100 N.V.S.S.Girish H.T.No:0477546

LKG - X వరకు అడ్మిషన్లు జరుగుచున్నవి.

ఎవరెస్ట్ E.M. హైస్కూల్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన సంస్థ

ముంగమూరివారి వీధి, నెల్లూరు. ఫోన్: 2344871, 9949403926

జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎన్నిక రసరమ్యమే!

జిల్లా పరిషత్ ఎన్నికల వేడి జిల్లా రాజకీయాలను బాగా వుడుకెక్కిస్తున్నది. నోటిఫికేషన్ వంటి లాంఛనాలు జరగక ముందే ఎన్నికల వాతావరణం నెలకొంటున్నది. ఇటు కాంగ్రెస్, అటు తెలుగుదేశం పార్టీలు రెండూ కూడా తమ శక్తి యుక్తులన్నీ కూడగట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి.

కాంగ్రెస్‌కు సంబంధించి, ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ఈ ఎన్నికల పట్ల చాలా శ్రద్ధ చూపుతున్నారు. నెల్లూరు జిల్లా విషయం మరీ ప్రత్యేకంగా గమనిస్తున్నారాయన. జిల్లాలో కాంగ్రెస్ ఎమ్మెల్యేల మధ్య సమన్వయం లేకపోవడం, వర్గాలుగా విడిపోయి ఒకరినొకరు శత్రువులుగా భావించుకునే వాతావరణం ఏర్పడడం ముఖ్యమంత్రికి ఆందోళ కల్గించే విషయం. కాంగ్రెస్‌వాదుల మధ్య ఒద్దిక లేకపోతే పార్టీ ఎంతగా నష్టపోతుందో మునిసిపల్ ఎన్నికలలోనే అర్థమై పోయింది. ఆ చేదు అనుభవాలు జిప విషయంలో పునరావృతం కాకూడదన్నది ముఖ్యమంత్రి తాపత్రయం. మామూడూరు ప్రయత్నంలో నెల్లూరు ఎమ్మెల్యేలను ఆయన అంత తీవ్రంగా మందలించడంలోని వుద్దేశం అదే. ఎవరో ఒకరి నాయకత్వంలో పని చేస్తే తప్ప జిపను గెల్చుకోవడం అసాధ్యమని; అందువల్ల ఎమ్మెల్యేలందరూ నేదురుమల్లి జనార్దనరెడ్డి గారి సలహా సంప్రదింపులతో నడుచుకోవాలని ఆదేశించారాయన.

ఈ ఆదేశాన్ని ఎవరూ వ్యతిరేకించనప్పటికీ, ఆ దిశలో ఇప్పటి వరకు ఎటువంటి ముందడుగూ పడక పోవడం గమనార్హం. ఎమ్మెల్యేలు ఎవరి పాటికి వారుగా వున్నారు తప్ప, ఐక్యంగా ఆలోచనలు చేసే వుద్దేశం ఇంకా ఆచరణలో పెట్టలేదు. జనార్దనరెడ్డి గారి నుంచి కూడా ఇంతవరకు అటువంటి చొరవ ఏదీ కన్పడడం లేదు. అయితే ఎట్టిన్నా జిప ఛేర్మన్ పదవిని కాంగ్రెస్ పరం చేయాలన్న తాపత్రయం మాత్రం అందరిలోను కన్పడుతున్నది. అందుకు ఎవరి కారణాలు, అవసరాలు వారికి వున్నాయి.

జిప ఛేర్మన్ పదవి జనరల్ కోటాలోకి రావడం వల్ల పోటీ బాగా పెరిగిపోతుంది అని భావించారు అందరూ. కానీ విచిత్రంగా సరైన అభ్యర్థి కన్పడక ఇబ్బంది పడుతున్నది కాంగ్రెస్ పార్టీ. అన్ని వర్గాల సమ్మతి పొందగల అభ్యర్థి ఇప్పటి వరకు తెర మీదకు రాలేదు. రకరకాల పేర్లు ప్రచారంలోకి వస్తున్నాయి కానీ, అవి ఏవీ చివరి వరకు నిలిచేవి కాదన్నది నిజం. అసలు సంబంధిత వ్యక్తుల అభిమతం

కాంగ్రెస్ ఎమ్మెల్యేలలో ఏకాభిప్రాయం సాధ్యమవుతుందా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నయితే; టిడిపికి ఛైర్మన్ అభ్యర్థిగా బాసికం కట్టను మనిషి దొరకడం లేదు.

తెలుసుకునే ప్రయత్నం కూడా చేయకుండా పత్రికలలో పేర్లు ప్రచారంలో పెడుతున్నారు.

జనార్దనరెడ్డి గారి మనసులో ఏ అభ్యర్థి వున్నాడో ఇంతవరకు బయట పడలేదు. ముందుగా ఏదీ బయటకు చెప్పక పోవడం ఆయన రాజకీయ శైలి కాబట్టి, అందులో విచిత్రం ఏదీ లేదు. అయితే తగిన అభ్యర్థి కోసం ఆయన తీవ్రంగా అన్వేషిస్తున్నట్లు మాత్రం అర్థమౌతున్నది. ఆనం సోదరుల విషయానికి వస్తే, మామూడూరు సభ ముందు వరకు వారి మనసంతా తమ తమ్ముడి మీద వుండిన మాట వాస్తవం. ముఖ్యమంత్రి ధోరణి చూసిన తర్వాత ఆ ఆలోచన మానుకున్నట్లు కన్పడుతున్నది. దానికితోడు వారి పలుకుబడి పరిధిలో ఒక్క జడ్పీటీసి కూడా జనరల్ కోటాలోకి రాలేదు.

కేంద్రమంత్రి పనబాక లక్ష్మి గారికి తన స్వంత అభ్యర్థిని నిలబెట్టుకోవాలన్న కోరిక వుందట. మామూడూరు పరిణామం ముందు వరకు ఆమె ఈ విషయంలో చాలా విశ్వాసంతో కన్పించారు. కోట గ్రామానికి చెందిన పల్లవ గ్రానైట్స్ అధినేత సుబ్బారెడ్డి, లేదా ఆయన సతీమణి శైలజలను తన అభ్యర్థులుగా రంగంలోకి దింపాలని తలపోశారట ఆమె. జనార్దనరెడ్డికి వ్యతిరేకంగా ఎమ్మెల్యేలందరినీ కూడగట్టి, వారందరి సహకారంతో తన అభ్యర్థిని నిలబెట్టుకోవాలన్నది ఆమె ఆలోచన. కానీ ఇప్పుడు ఆమెతో కలిసి వచ్చే ఎమ్మెల్యే ఎవరూ కన్పించడం లేదు. ఒక్క అల్లూరు ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి మాత్రమే ఆమెతో పూర్వపు సంబంధాలు కొనసాగిస్తున్నారు.

సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర రెడ్డికి కూడా తన అభ్యర్థి అంటూ ఎవరో ఒకరిని రంగంలోకి దింపాలన్న కోరిక వుందని చెప్పున్నారు. ఆయన మనసులో ఏ పేరు వుందో తెలియదు. ఆనం వివేకానందరెడ్డి మాత్రం తమ తరపున పోటీ చేయమని జిల్లాకు చెందిన ఇద్దరు సంపన్నులను కలిసి, విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తున్నది. వారిద్దరు కూడా అందుకు సుముఖత చూపలేదట. అసలు పోటీ చేయడం ఇష్టం లేదో లేక ఆనం వారి అభ్యర్థిగా ముందు ప్రచారం జరిగితే తమ అవకాశాలు దెబ్బతింటాయనే అభిప్రాయపడ్డారో తెలియదు కానీ, ఆ ఇద్దరు కూడా వివేకానందరెడ్డివి నిరాశ పరిచారు. ఆనం సోదరులిద్దరికీ అత్యంత సన్నిహితులైన కాకాణి గోవర్ధనరెడ్డి పేరు ప్రచారంలోకి వచ్చింది. విచిత్రంగా ఆయన్ను పోటీ

కొరవ ఇవ పేజీలో

బొల్లినేని సూపర్ స్పెషాలిటి హాస్పిటల్

అత్యాధునిక వసతులతో, ప్రతిష్టాత్మక విశ్వ విద్యాలయాల నుండి ఉత్తీర్ణులైన స్పెషలిస్ట్ డాక్టర్లచే అంతర్జాతీయ ప్రమాణాలు గల వైద్య సేవలందిస్తూ,
కడప, చిత్తూరు, ప్రకాశం, మరియు నెల్లూరు జిల్లాలకు ఆరోగ్య ప్రదాయినిగా వెలుగొందుతున్న బొల్లినేని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఘనంగా జరుపుకుంటున్న

6వ వార్షికోత్సవ వేడుకలకు
అందరినీ హృదయ పూర్వకంగా ఆహ్వానిస్తున్నాము.

- గుండె ఆపరేషన్లు ◆ కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు
- డయాలసిస్ విభాగం ◆ మెదడు, వెన్నెముక ఆపరేషన్లు
- కిడ్నీలో రాళ్ళు ఆపరేషన్ లేకుండా తొలగించుట
- కాలేయం, జీర్ణకోశ వ్యాధులకు ప్రత్యేక చికిత్స
- మూత్రాశయ మరియు మూత్రనాళ వ్యాధులకు చికిత్స
- టెస్ట్ ట్యూబ్ బేబి సెంటర్ (సంతానం లేనివారికి)
- ఎముకలకు సంబంధించిన వ్యాధులు,
- చిన్న పిల్లల నుండి పెద్దల వరకు అన్ని రకముల ఆపరేషన్లు
- చెవి, ముక్కు, గొంతు వ్యాధులకు ప్రత్యేక చికిత్స
- ఆస్థ్మా, నెమ్ము మరియు ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులకు చికిత్స ◆ అన్ని రకాల కంటి ఆపరేషన్లు
- విశాలమైన దంత విభాగము ◆ 24గం. ఎమర్జన్సీ విభాగము
- పోలియో వ్యాధులు, కీళ్ళ మరియు తుంటి మార్పిడి ఆపరేషన్లు
- ఎం.ఆర్.ఐ., సి.టి.స్కాన్., కలర్ డాప్లర్

అన్ని సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఒకే భవనంలో



200 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
నెల్లూరు. ఫోన్స్ : 0861 2315835, 36, 37, 38

వేదిక : బొల్లినేని నర్సింగ్ కాలేజ్ క్యాంపస్,
ధనలక్ష్మీపురం, నెల్లూరు
సమయం : 1-6-2006 సాయంత్రం 6 గం.

ముఖ్యఅతిథి
శ్రీ యన్.సూర్యనారాయణ, IPS
Superintendent of Police, Nellore

గౌరవ అతిథి
డా॥ బి.సత్యబాల, M.B.B.S
District Medical & Health Officer, Nellore

సభ నిర్వాహకులు
శ్రీ బొల్లినేని కృష్ణయ్య, M.E
Chairman, KIMS, Hyderabad

సాంస్కృతిక కార్యక్రమాలు ఆటపాటలు కలవు

BRMH మల్టి గెయిన్ హెల్త్ కార్డ్
వైద్యసేవలు వినియోగించుకోని పక్షంలో
రెట్టింపు డబ్బు వాపస్

ప్రత్యేక ఆకర్షణలు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు
- ఆరోగ్య భద్రత ద్వారా బస్సు ఉద్యోగులకు
- షుగర్ ఉద్యోగులకు, ఇన్సూరెన్స్ ఉద్యోగులకు

తెల్లరేషన్ కార్డు గలవారికి
సంవత్సరఆదాయం 10వేల లోపు వారికి
గుండె ఆపరేషన్ 85000 రూపాయలకే.

పేద ప్రజలు తమ వైద్య ఖర్చుల కోసం ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి నుండి సహాయనిధి పొందు సౌకర్యము.
పేద ప్రజలకు ఉచిత జనరల్ వార్డ్

6వ వార్షికోత్సవ కానుకగా 1-6-06 నుండి 15-6-06 వరకు

గుండె జబ్బులతో బాధపడుతున్న 12 సం॥లోపు పిల్లలకు ఉచిత 'వ్యాధి నిర్ధారణ' వైద్య శిబిరం నిర్వహించబడును.
మరియు క్రింది ప్యాకేజీలలో వైద్య పరీక్షలు నిర్వహించబడును.

కార్డియాలజీ	స్ట్రోక్ (పక్షవాతం)		రీనల్ (మూత్రపిండాలు)		డయాబెటిస్ (మధుమేహం)	
~~రూ.2340~~	~~రూ.4120~~ (with CT)	~~రూ.2320~~	~~రూ.3365~~	~~రూ.860~~	~~రూ.2890~~	~~రూ.370~~
రూ.1500	రూ.2500	రూ.1500	రూ.2000	రూ.500	రూ.1500	రూ.200



ఆగమనాభిలాషులు
బోర్డ్ ఆఫ్ డైరక్టర్స్ & స్టాఫ్

డా॥ బొల్లినేని భాస్కర రావు, M.S. DNB CT Surgeon
Managing Director

పాపం... రాష్ట్రపతి

లాభదాయక పదవుల బిల్లును వెనక్కు పంపి ఒక కొత్త సంచలనానికి తెర తీశాడు రాష్ట్రపతి అబ్దుల్ కలాం. రాజ్యాంగంలోని 111 ఆర్టికల్ ప్రకారం ద్రవ్య సంబంధితం కాని బిల్లును ఒకసారి వెనక్కు పంపే అధికారం రాష్ట్రపతికి వుంది. కేవలం ఒక్కసారి మాత్రమే వెనక్కు పంపవచ్చు. ఆ బిల్లును పార్లమెంటు మళ్లీ ఎట్లా వున్నది అట్లనే తిరిగి తన పరిశీలనకు పంపితే, దానిపై సంతకం పెట్టడం మినహా ఆయన చేయగలిగింది ఏదీ లేదు. 1951లో హిందూ కోడ్ సవరణ బిల్లు విషయంలో అప్పటి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ఈ ప్రయత్నం చేశారు. ఇన్నేళ్ల తర్వాత ఆ ఆర్టికల్ ఒకటి వుంది అన్న సంగతి జ్ఞాపకం చేసినవాడు అబ్దుల్ కలాం మాత్రమే.

లాభదాయక పదవుల బిల్లు పట్ల ఆయన అభిప్రాయాలు సరైనవి. దేశంలోని మెజార్టీ ప్రజలు కూడా ఎమ్మీలుగా వున్న వారు మరొక పదవిలో కొనసాగడం అవసరమా అని ప్రశ్నిస్తున్నారు. పైపెచ్చు వెనుక తేదీ నుంచి అమలు చేసే విధంగా చట్టాన్ని రూపొందించడం పట్ల కూడా ఎంతో మందిలో అసంతృప్తి వుంది. తమ పదవులు కాపాడుకోవడానికి అన్ని పార్టీల రాజకీయ నేతలూ కుమ్మక్కై, చట్టాలు చేసే అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్న భావనలున్నాయి. ఎంతో వున్నత విలువలు పాటించేవాడని పేరున్న లోక్‌సభ స్పీకర్ సోమ్‌నాథ్ ఛటర్జీ కూడా ఇదే బలహీనతకు గురి కావడం గమనార్హం. శాంతినికేతన్ అభివృద్ధి మండలికి ఆయన అధ్యక్షుడు. అది లాభదాయక పదవుల కోవలోకి వస్తున్నది. ఈ రాజ్యాంగ నియమం క్రింద అనర్హతకు గురి అయ్యే ఎమ్మీలు, ఎమ్మెల్యేలలో అధిక సంఖ్యాకులు వామపక్షాలకు చెందిన వారే కావడం కూడా గుర్తించాల్సిన విషయం. సిపిఎం, బిజెపి, కాంగ్రెస్, సమాజ్‌వాది వంటి పార్టీలన్నీ ఈ సమస్యను ఎదుర్కోవడంతో అందరూ కూడబలుక్కుని మరీ ఈ బిల్లును మంజూరు చేశారు. బిల్లు రూపకల్పనలో కూడా తమ పదవులు కాపాడుకోవాలన్న దుర్గ తప్ప, జాతీయ ప్రయోజనాలను పరిశీలించే ప్రయత్నం ఏదీ కన్పడలేదు.

సాధారణ ప్రజల నుంచి, రాజ్యాంగ నిపుణుల వరకు ఈ బిల్లుపై ఎంతో కొంత అసంతృప్తి వుంది. భిన్న అభిప్రా యాలూ వున్నాయి. అయితే రాష్ట్రపతి పదవిలో వున్నవారు అటువంటి వుద్యోగాలకు లోను కావడం సమంజనమా అన్నది ప్రశ్న. మనది పార్లమెంటరీ ప్రజాస్వామ్యం. అన్నిటికంటే అత్యున్నత నిర్ణయక సంస్థ అదే. రాష్ట్రపతి పదవికి రాజ్యాంగ అధినేత అన్న గౌరవం మాత్రమే వుంది. బ్రిటిష్ రాచరిక వ్యవస్థను దృష్టిలో పెట్టుకుని ఈ పదవిని సృష్టించారు మన రాజ్యాంగ రూపకర్తలు. పరిపాలనకు సంబంధించిన ఏ చట్టం తయారులో కూడా పార్లమెంటుదే తుది నిర్ణయం కావాలన్నది వారి నిర్దేశం. అందులో ఎటువంటి అస్పష్టతా, సందిగ్ధత లేకుండా రాజ్యాంగంలో రాష్ట్రపతి, పార్లమెంటు పాత్రలను నిర్వచించారు కూడా.

జమీన్‌రైతు

ఈ నిర్దేశాన్ని అర్థం చేసుకోవడంలో కొంత గందరగోళానికి గురి అయినట్లున్నారు రాష్ట్రపతి అబ్దుల్ కలాం. ప్రజా జీవితంలో ఆదర్శవాది ఆయన. ఉన్నత విలువలు, ప్రమాణాలు పాటించడంతో పాటు, తన వ్యక్తిత్వాన్ని కాపాడుకునే ప్రయత్నం కూడా చేయడం ఆయన అలవాటు. రాష్ట్రపతి పదవిలో కూర్చొని, పార్లమెంటు తప్పు చేస్తున్నప్పుడు ఎత్తి చూపక పోవడం సబబు కాదనే వుద్దేశంతో ఈ బిల్లు వెనక్కు పంపినట్లున్నారాయన. అయితే ఏ కోణంలో నుంచి చూసినా ఆయన తీసుకున్న నిర్ణయం సమర్థనీయంగా కన్పించడం లేదు. ఏ చట్టాలు ఎట్లా రూపొందించాలో మార్గదర్శకత్వం వహించే అధికారం రాష్ట్రపతికి లేదు. పార్లమెంటు చేసిన చట్టాలపై తాత్విక లేదా రాజ్యాంగ దృష్టితో వ్యాఖ్యానించే అధికారం కూడా రాష్ట్రపతికి లేదు. పార్లమెంటు చేసే చట్టాలు రాజ్యాంగబద్ధంగా వున్నాయా లేవా అన్న పరిశీలన చేసేందుకు సుప్రీం కోర్టు వుంది; అవి ప్రజాహితం కోరేవా కావా అన్న తీర్పు చెప్పే అవకాశం ప్రజలకు మాత్రమే వుంది. ఈ మధ్యలో జోక్యం చేసుకునే అధికారం రాష్ట్రపతికి ఎంత మాత్రం లేదు.

రాష్ట్రపతులు రబ్బర్ స్టాంపుల వలె వుండిపోవడం మంచిదా కాదా అన్న చర్చ చాలా కాలం క్రితమే జరిగింది. 1975లో ఎమర్జెన్సీ ఆర్డినెన్స్‌పై అప్పటి రాష్ట్రపతి సంతకం పెట్టడాన్ని అన్ని రాజకీయ పార్టీలు నిరసించాయి కూడా. అయితే ఆ పరిస్థితి వేరు; ఇప్పటి బిల్లు సంగతి వేరు. పార్లమెంటు ఆమోద ముద్ర వేసిన బిల్లులను రాష్ట్రపతులుగా వున్న వారు తమ వ్యక్తిగత అభిప్రాయాలకు అనుగుణంగా పరిశీలించి, వ్యాఖ్యానించడం మొదలు పెడితే పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థకే విఘాతం కలిగే ప్రమాదం వుంది. అది దేశానికి హితం కాదు.

ఏ కారణం వల్లనైతేనేమి, అబ్దుల్ కలాం ఈ నిర్ణయం తీసుకున్నాడు. దీన్ని అడ్డం పెట్టుకుని రాజకీయ లబ్ధి పొందడానికి బిజెపి వంటి పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. ఈ సమస్య నుంచి అటు రాష్ట్రపతి పదవి గౌరవానికి భంగం కలుగకుండా, ఇటు పార్లమెంటు స్వయంప్రతిపత్తికి నష్టం వాటిల్లకుండా సంయమనంతో పరిష్కరించే బాధ్యత ప్రధానమంత్రిపై వుంది. ఎంతో మెలకువతో, జాగ్రత్తతో వ్యవహరించవలసిన సమయం ఇది.

జిల్లా వార్తలు

జిల్లా వార్తలు

1-6-1956

పేజీలు: 12 వెల:0-2-0

నెల్లూరు కౌన్సిల్‌కు సగం మంది ఏకగ్రీవం

నెల్లూరు మునిసిపాలిటీలో పోటీలేకుండా 16 మంది ఎన్నికైనారు. వారి పేర్ల దిగువ యిస్తున్నాము. బ్రాకెట్లో యిచ్చిన అంకె వారు ఎన్నికైన వార్డు.

1.వి.వెంకటసుబ్బయ్య (1), 2.కోళ్ల పల్లి బాలకృష్ణయ్య (2), 3.పిటి రామానుజం(4), 4.ఎలిశెట్టి సుబ్బరాయుడు (5), 5.చెరుకుమూడి సదాశివరావు (6), 6.కోకా గోవిందరావు(14), 7.పేదూరు లక్ష్మణగుప్త (12), 8.పుట్టా బలరామరెడ్డి (15), 9.సి,మాధవరెడ్డి (17), 10. పాటూరు బాలసరస్వతమ్మ(18), 11.మహమ్మద్ అబ్దుల్ సలాం (20),12.మహబూబ్ ఖాన్ సాహెబ్ (23), 13.ఖతీఫ్ మహమ్మద్ హుస్సేన్ ఫరూకి (24), 14.ఎస్. కొళందవేలు (26), 15.ఉద్దంకి జనకాంబ (26), 16.గాదం రోశయ్య (27).

ఈ 16 మంది గూడా ఏసి సుబ్బారెడ్డి గ్రూపునకు చెందిన కాంగ్రెస్ అభిమానులు.

ఎవరెన్ని యేండ్లు?

ఇప్పుడు పోటీ చేస్తున్న కొందరు సభ్యులు ఎన్ని సంవత్సరాల నుంచి కౌన్సిలర్లుగా వుండేది ఈ దిగువ పట్టీ తెలియజేస్తుంది.

	ఎన్నికైన సం॥	టరమ్ము	మొత్తం సం॥
ఎసి సుబ్బారెడ్డి	1934	6	22
లక్ష్మణగుప్త	1938	5	18
మహబూబ్‌ఖాన్	1927	10	33
సలాం	1931	7	25
వెంకటపుయ్య	1938	5	18
చంగన్న	1938	5	18
జనకాంబ	1938	5	18
ఎలిశెట్టి సుబ్బన్న	1947	2	18
పి.వి.సుబ్బారెడ్డి	1947	2	7 1/2
నారాయణరావు	1947	2	7 1/2
రత్నం	1947	2	7 1/2

50 పల్లె క్రితం

***

యితర్లకు అవకాశం లేకుండా ఒకరే యావజ్జీవ సభ్యులుగా వుండాలను కోవడం వుంది పని గాదు. ఇతరులకు గూడా పరిపాలనానుభవం పీర్యకునే అవకాశం వుండాలి గదా!

మహబూబ్‌ఖాన్ సాహెబ్ గారు 33 సంవత్సరాలు వరుసగా సభ్యుడుగా వున్నాడంటే ఆయన మందితనానికి, ఆయన యందు ప్రజలకున్న అభిమానికి నిదర్శనం కావచ్చు. కాని ఓటర్లకు మరొకరిని యిన్నుకొనే అవకాశం ఇవ్వకుండా తానే యావజ్జీవం వుండాలనుకోవడం ధర్మం కాదు. తన పిల్లలున్నారు, అత్మబంధువులున్నారు. వారికి ధాస్తులివ్వాలి కదా.

డాక్టర్ సలాం సాహెబ్ గారికి 23 సంవత్సరాలు చాలదు. ఇక రెండు సంవత్సరాలు వుంటే రజతోత్సవం జరిపి పీడ్కోలివ్వవచ్చును.

వీరు ముస్లిమో, హిందువో, యివరెరుగుదురు? మంచివాడుగా హిందువులంతా 33 సంవత్సరాలు యిన్నుకొన్నారు. అందుకు హిందువులకు కాస్తగా వారు వార్డు విభజనలో కుంభకోణం చేశారు. అది ఎవడో రౌడి పిల్లకాయ చేయవలసిన పని గాని, సలాం సాహెబు వంటి పెద్దమనిషి చేయతగింది కాదు. తన ఈ మూడు సంవత్సరాల వ్యవధిలో వార్డును యథాప్రకారం సవరించి వైదొలగమని ప్రార్థన.

తరువ 10వ పేజీలో

ధరల భారంతో కుంగుతున్న బతుకులు

గతంలో ఎప్పుడూ లేని విధంగా నిత్యావసర వస్తువుల ధరలు నింగికంటాయి. సామాన్య, మధ్యతరగతి ప్రజలు బతుకు బండి లాగలేక మూల్గుతున్నారు. మార్కెట్‌లో కందిపప్పు కిలో 34 రూపాయలు, మినపప్పు 52, పెసలపప్పు 50 రూపాయలు, మిరపకాయలు 60, చింతపండు 45 రూపాయలమ్ముతున్నారు. పామోలిన్ లీటరు 45 రూపాయలు. పై వస్తువులన్నీ ప్రజలు నిత్యం వాడేవే. ఈ ధరలకు అల్పాదాయ వర్గాల వారు ఫలసరకులు కొని తినగలరా? కాయగూరల ధరలు ఎండల్ని మించి మండుతున్నాయి. వీటిని కొనబోతే గుండె బేజారవుతుంది. ధరలు పెరగడమే పురోగమనమా? పాలకులకిది పట్టదా? నోరు వాయిలేని సామాన్య ప్రజల అతీగతిని పాలకులు పట్టించుకోక పోతే ఎలా? ఈ వ్యవహారంలో ప్రజలు ఏడవలేక నవ్వుతున్నారు. చావలేక బతుకుతున్నారు. ఇప్పటికైనా ఈ విషయాన్ని ప్రభుత్వం పట్టించుకోక పోతే జనం ఇక జీవించడం దుర్భరం.

గూడూరు *పి.ప్రభాకరరావు*

కోవూరు *పి.వెంకయ్య*

సంగం బ్యారేజి ఆధునీకరణ శుభప్రదం

సంగం బ్యారేజి ఆధునీకరణ పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శ్రీకారం చుట్టడం శుభప్రదం. వ్యవసాయ ప్రాధాన్యం గల జిల్లాలో సంగం, నెల్లూరు ఆనకట్టలు, కనిగిరి రిజర్వాయరు నిర్మాణం తర్వాతే బంగారు పంటలు పండే అవకాశం కల్గింది. దీనికి కారకుడు కాటన్‌దొర. మన పాలకులు సోమశిల, కండలేరు ప్రాజెక్టులు కట్టినా సంగం, నెల్లూరు ఆనకట్టలను ఆధునీకరించక పోవడం వల్ల ఎంతో విలువైన నీరు ప్రతి ఏడాది సముద్రం పాలవుతుండేది. తెలుగు పాలకులు సంగం బ్యారేజి నిర్మాణ వ్యవహారంలో షో చేసినా, కోవూరు శాసన సభ్యుడు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పట్టిన పట్టు విడవక దీన్ని సాధించారు. జిల్లాలో నీటి పారుదల రంగంలో పనులన్నీ జరుగుతున్నాయి. పనిలో పనిగా కనిగిరి రిజర్వాయరు పూడిక తీస్తే ఈ ప్రాంత ప్రజలు ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డికి సదా కృతజ్ఞులై వుంటారు.

నెల్లూరు *బి.పట్టాభిరామయ్య*

జొన్నవాడ రోడ్డు - దెబ్బతిని పోయింది!

నెల్లూరు వెంకటేశ్వరపురం వద్ద పై ఓవర్ బ్రిడ్జి కడుతూ ఒత్తిడికి తట్టుకోలేని జొన్నవాడ రూటులో కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల వైపు వెళ్లే వాహనాలను మళ్లించారు. ఈ రూటులో రోడ్డు

జనవాణి

ప్రక్కన గుంటలు త్రవ్వేసి పూడ్చలేదు. పెద్ద గుంటలు, పొట్టేపాళెం కలుజు దగ్గర పెద్ద వాహనాలు వెళ్లడం కష్టంగా వుంది. 15 కిలోమీటర్లు సాగే ఈ రూటులో ఎక్కడా కానిస్టేబుల్ లేడు. ట్రాఫిక్ జామ్ అయితే ప్రయాణీకులే దెబ్బలాడుకొని సర్దుకు పోతున్నారు. మొత్తం మీద ఈ వైపు ట్రాఫిక్ మళ్లింపు అధికారులు, ప్రజా ప్రతినిధుల ముందుచూపు లేదని తేటతెల్లం చేసింది.

బుచ్చిరెడ్డిపాళెం *ఎన్.శ్రీధర్*

జాతీయ జెండా గౌరవాన్ని కాపాడాలి

క్రికెట్ మ్యాచ్‌లో మనదేశ జట్టు సభ్యులు మంచి షాట్స్ కొట్టినపుడు, గెల్చినపుడు ఆనందంతో ప్రేక్షకులు జాతీయ జెండాను ఎగుర వేస్తూ టీవిల్లో కనపడతారు. కాని కొంతమంది తెలియక జెండాను తలక్రిందులుగా, నిలువుగా ఎగుర వేస్తున్నారు. మరికొందరు తలకు, మొలకు చుట్టుకోవడం బాధాకరం. మనదేశస్తుల్లో చాలామందికి, విదేశాల్లో వుండే మన సహోద్యోగులకు గానీ జెండా ఏ విధంగా ఎగుర వేయాలో తెలియదు. జట్టు మేనేజర్లు, కోచ్, మూడవ అంపైర్లు టీవిల్లో జెండాను ఏ విధంగా ఎగురవేయాలో కామెంట్రీలో చెబితే బాగుంటుంది.

బేలత్తూరు *హరినాథరావు*

జనార్దనరెడ్డిని అనుసరించాలి

చేజర్ల మండలం మాముడూరులో ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి జిల్లా ఎమ్మెల్యేలకు సుతిమెత్తగా చేసిన హితబోధ బాగుంది. ఎవరు ఔనన్నా, కాదన్నా జిల్లాలో ఏకైక సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జనార్దనరెడ్డి. ఎన్నో ఎన్నికల్లో పార్టీని ఒక పథకం ప్రకారం విజయపథాన నడిపారు. పోయినసారి జడ్పీని కాంగ్రెస్ కైవసం చేసుకోవడానికి జనార్దనరెడ్డి నడిపిన మంత్రాంగమే కారణం. పార్టీ నాయకులంతా పంచాయతీ, జడ్పీటీసి ఎన్నికల్లో ఆయనను అనుసరించడం ఎంతో అవసరం. ఇటీవల విశాఖపట్నం సభలో ప్రధాని మన్మోహన్‌సింగ్ ఉపన్యాసానికి ఉపక్రమిస్తూ 'మై డియర్ ఫ్రెండ్ జనార్దనరెడ్డి గారు' అని సంబోధించిన విషయం పార్టీ శ్రేణులు గుర్తుంచుకోవాలి.

నెల్లూరు *ఎఆర్ రావు*

పఠాభిని గూర్చి చక్కగా వ్రాశారు

మే 19తేది 'జమీన్‌రైతు' సంచికలో గోపి చేసిన పఠాభి కవితల విశ్లేషణ చాలా గొప్పగా, చక్కగా అభినందనీయంగా వుంది. తిక్కవరపు పట్టాభిరామిరెడ్డి మన

తరువ 10వ పేజీలో

నెల్లూరు సంగతులు

కాషాయం కషాయం

నెల్లూరు నగరంలో భారతీయ జనతాపార్టీ పరిస్థితి నానాటికీ తీసికట్టు నాగం బొట్టు సామెతను గుర్తుకు తెస్తుంది. గడచిన పదేళ్లలో రెండుసార్లు నెల్లూరు అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసిన పార్టీ నగరంలో నాయకత్వ లేమితో బాధపడుతుంది. ఒక్కొక్కరుగా ద్వితీయ శ్రేణి నాయకులు ఆ పార్టీకి దూరమై పోతున్నారు. ప్రజా సమస్యలపై పోరాట విషయంలో తెలుగుదేశం, సిపిఎం పార్టీలు ముందంజలో వుంటే బిజెపి సోదిలో కూడా

నెల్లూరులో బిజెపి నామమాత్రం

లేదు. నగర పార్టీలో సీనియర్లుగా చెప్పుకోవాల్సిన ఆచార్య ఆదిత్య, కర్నాటి ఆంజనేయరెడ్డి, ఆమంచర్ల శంకరనారాయణ పార్టీ కార్యక్రమాలకు దూరంగా వుంటున్నారు. నెల్లూరు వచ్చిన బిజెపి బహిష్కృత నేత ఉమాభారతి బహిరంగ సభలో సైతం ఈ నాయకులు దూరంగా నిలబడి కనపడ్డారు. బిజెవైఎం నేతగా, రాపూరు ఇన్‌ఛార్జిగా వున్న మిడతల రమేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు సరోజనమ్మ, ఉమాభారతి పార్టీలో చేరిపోయారు.

తొరవ 11వ పేజీలో

నాన్‌వెజ్‌లో బీఫ్

నెల్లూరులోని రెస్టారెంట్ల నిర్వాహకులు నాన్ వెజ్ ఐటమ్స్‌లను విపరీతమైన ధరలకు విక్రయిస్తూనే పొట్టేలు మాంసానికి బదులు గొడ్డు మాంసం వాడుతున్నారు. నగరంలోని పేరు మోసిన హోటళ్లలో మటన్ బిర్యానీ 70 రూపాయలకు అమ్ముతున్నారు. మటన్ ఐటమ్స్ 90 నుంచి 120 రూపాయలకు తక్కువ లేవు.

నెల్లూరు హోటళ్ల మోసం

కాని ప్రతి 10కిలోల మాంసానికి ఐదు కిలోల పొట్టేలు మాంసం, మూడు కిలోల గొడ్డు మాంసం, రెండు కిలోల మేక మాంసాన్ని కలిపేస్తున్నారు. బిర్యానీలో రెండు ముక్కలు వస్తే రెండు వేర్వేరుగా వుంటున్నాయి. లాభార్జనే ధ్యేయంగా రెస్టారెంట్ల యజమానులు ఈ పాతకానికి పాల్పడుతున్నారు. నెల్లూరు నుంచి చెన్నై, బెంగు

తొరవ 11వ పేజీలో



నెల్లూరులో క్రైస్తవ మిషనరీలు, విద్యా సంస్థల ఆస్తుల అన్యాక్రాంతంపై రమేష్‌రెడ్డినగర్‌లో పరిశీలన జరుపుతున్న శాసనసభా కమిటీ సభ్యురాలు లాజరస్, ఛైర్మన్ వివేకానందరెడ్డిలతో జిల్లా అధికార్లు

ఎస్పీకి జానా 'జజ్జనక'

ముగ్గురు శాసనసభ్యులు ఎక్కి వున్న వాహనాన్ని సిఎం కాన్వాయ్‌లో అనుమతించని నెల్లూరు ఎస్పీ సూర్యనారాయణను హోంమంత్రి కందుల జానారెడ్డి ఫోనులో మందలించినట్లు తెలిసింది. చేసిన తప్పుకు ఎమ్మెల్యేల త్రయాన్ని కలిసి 'సారీ' చెప్పి భవిష్యత్తులో ఇటువంటి తప్పులు జరుగకుండా చూసుకొమ్మని చెప్పి నట్లు సమాచారం. 28తేది సంగం గ్రామానికి రాష్ట్ర ముఖ్యమంత్రి మధ్యాహ్నం 12.30 గంటలకు రావాల్సి వుండగా ఐదు నిమిషాలు ముందుగా హెలికాప్టర్ దిగేశారు. కోవూరు ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి నేతృత్వంలో ఏర్పాటైన కార్యక్రమాలు కావడంతో నెల్లూరు, రాపూరు, అల్లూరు ఎమ్మెల్యేలు వివేకానందరెడ్డి, రామనారాయణరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డిలు లేటుగా నెల్లూరు నుంచి కారులో వచ్చారు. అప్పటికే హెలిప్యాడ్ నుంచి సంగం వారధి వద్దకు సిఎం కాన్వాయ్ బయలుదేరింది. కలిగిరి రోడ్డు సెంటర్ నుంచి సిఎం కాన్వాయ్‌లోకి ఎమ్మెల్యేల బృందం కార్లలో ప్రవేశించే ప్రయత్నం చేయగా ఎస్పీ సూర్యనారాయణ నిలువరించారు. భద్రతా కారణాల దృష్ట్యా సిఎం కాన్వాయ్‌లో ముందు అనుమతి తీసుకోని వాహనాలు వెళ్లనీయనని ఎస్పీ చెప్పడంతో ఎమ్మెల్యేలు ఆవేశంతో ఊగిపోయారు.బహిరంగ సభ వేదికపై వివేకా అలిగివెనుకవెళ్లి కూర్చోగా, రామనారాయణరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి అన్యమనస్కంగా మాట్లాడారు. 29తేది రామనారాయణరెడ్డి తనకు ప్రభుత్వం కేటాయించిన నలుగురు గన్‌మెన్లను వద్దని లేఖ వ్రాయడంతో ఈ వ్యవహారం వేడెక్కింది. 30తేది విష్ణు ఈ వ్యవహారమై జానారెడ్డికి ఫిర్యాదు చేసే తన గన్‌మెన్లను పంపేశారు. వెనువెంటనే జానారెడ్డి స్పందించి ఎస్పీ గారికి క్లాస్ పీకారు. వాస్తవానికి ఎస్పీ సూర్యనారాయణ విధి నిర్వహణ విషయంలో హుషారుగానేవుండరు. కాన్వాయ్‌లోకి జొరబడాలనుకొన్న ఎమ్మెల్యేల వాహనాలను గుర్తించలేక ఆ తర్వాత పోలీస్ భేషజం అడ్డొచ్చి వెనక్కు తగ్గలేక జానారెడ్డి చేత అక్షింతలు వేయించుకోవాల్సి వచ్చింది.

వీళ్లు అవి'నీతి'పరులట!

మొగుడ్ని కొట్టి మొగసాలకెక్కినట్లు పీకల్లోతు అవినీతి ఊబిలో కూరకపోయిన రవాణాశాఖాధికారులు, ఎసిబి అధికారులు అడిగినంత నెలసరి మామూళ్లు తాము ఇవ్వక పోవడం వల్ల తమ కార్యాలయంపై దాడి చేశారని ప్రచారం ప్రారంభించారు. రాష్ట్ర స్థాయి వున్నతాధికారులకు కూడా ఈ సందేశాన్నే రవాణాశాఖ కార్యాలయ అధికారులు పంపినట్లు తెలిసింది. ఎసిబి అధికారులు నెలసరి రెండు లక్షల రూపాయలు మామూళ్ల

ఎసిబిపై గేరు మార్చిన రవాణా

ఇవ్వమని కోరారని తాము ఇవ్వలేమని చెప్పడం వల్ల దాడులు చేశారంటున్నారు. వాస్తవానికి రవాణాశాఖ కార్యాలయంలో ఏ చిన్న పని జరగాలన్నా లంచం ఇవ్వాల్సిందే. కార్యాలయంలో 15 కౌంటర్లుంటే ప్రతి కౌంటర్‌లోనూ ఏజంట్లు వస్తేనే సిబ్బంది స్పందిస్తారు. లెర్నింగ్ లైసెన్స్‌ను పొందను 40 రూపాయలు యూజర్ ఛార్జీ చెల్లిస్తే సరిపోతుంది. కాని 150 రూపాయలు లంచంగా ఇస్తేనే ఎల్‌ఎల్‌ఆర్ ఇస్తారు. ఫొటో తీసే వ్యక్తికి 50

తొరవ 11వ పేజీలో

ఎవరికి ఎవరో?

నెల్లూరు మునిసిపాలిటీ, కార్పొరేషన్ అయినా పరిపాలనా పద్ధతులు, పౌర సదుపాయాలు మెరుగు కాలేదు. కార్యాలయంలో పనిచేసే అధికారులు, నేతలకు దిశా, దశ నిర్దేశం చేసేవాళ్లు లేకపోవడంతో అన్ని విభాగాల్లో అబందరం చోటు చేసుకొంది. కార్పొరేషన్ ప్రధాన ఆదాయ వనరులు ఇంటి పన్ను, నీటి పన్ను

ఇది కార్పొరేషన్ పాలన

ప్రజలను చైతన్యపరిస్తే సహజంగా ఈ పన్నులు కట్టేస్తుంటారు. గత ఏడాదిగా ఇ-సేవా కేంద్రాల ద్వారా ఈ పన్నులు కట్టించుకొంటున్నారు. 2006 సంవత్సరానికి సంబంధించిన ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు ప్రజలు చెల్లించాల్సిన పన్నుల డిమాండ్ నోటీసులు కార్పొరేషన్ ఇంకా ఇవ్వలేదు. న్యూసెన్స్ ఎందుకని

తొరవ 11వ పేజీలో

డిఇఓ ఆఫీసులో స్టేషనరీ కిరికిరి

డిఇఓ కార్యాలయంలో జరుగుతున్న కుంభకోణాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ఫిబ్రవరి నెలలో సెవెన్త్ పరీక్షల నిర్వహణకోసంరెండు లక్షల రూపాయలు వెచ్చించి ఆన్సర్ షీట్లు కొన్నట్లు రికార్డుల్లో వుంది. వాస్తవానికి లక్ష రూపాయలకు పైగా స్టేషనరీ కొనాలంటే బహిరంగ టెండర్లు పిలవాలి. ఆ పని చేయక కార్యాలయం ప్రక్కనే చిన్న గదిలో అంగడి పెట్టుకొని వున్న వ్యక్తి వద్ద దీన్ని కొన్నట్లు రికార్డుల్లో స్పష్టం చేశారు. వాస్తవానికి ఈ దుకాణదారుని దుకాణంలో 50వేల రూపాయల విలువ చేసే స్టేషనరీ కూడా వుండదు. ఇతని చేత 50వేల రూపాయల ఆన్సర్ షీట్లు కొనుగోలు చేయించి రెండు లక్షల రూపాయలకు బిల్లులు తీసుకొన్నట్లు తెలిసింది. ఈ పాపంలో భాగస్తులెవరో విచారణ చేస్తే గాని తేలదు. డిఇఓ కార్యాలయంలో జరిగిన అవినీతి అధికారులపై విచారణ చేయను విజిలెన్స్ అధికారులు సిద్ధపడ్డా చదువుల మంత్రి జిల్లా అని తీసుకొన్నట్లు తెలిసింది.

బ్యాక్ సీట్‌లో గ్రేటర్ నెల్లూరు

నెల్లూరును కార్పొరేషన్ స్థాయి నుంచి గ్రేటర్ నెల్లూరు స్థాయికి పెంచాలన్న ప్రతిపాదన కొన్నాళ్లు వెనక్కి పోయినట్లేనాలి. నెల్లూరు నగరానికి చుట్టు ప్రక్కల వున్న 12 పంచాయతీలను కార్పొరేషన్‌లో విలీనం చేస్తూ గ్రేటర్ నెల్లూరు ప్రతిపాదనను అధికారులు తయారు చేశారు. ప్రతిపాదన తాలూకు ఫైళ్లు పంచాయతీ రాజ్ శాఖ నుంచి మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖకు వెళ్లాయి. స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఈ గ్రామాలన్నింటిని నెల్లూరు రూరల్ మండలంలో చేరుస్తూ రిజర్వేషన్ ప్రతిపాదనలను అధికారులు తయారు చేశారు. గ్రేటర్ హోదా కోసం ఒక నెల్లూరు ప్రతిపాదన మారిస్తే మొత్తం నెల్లూరు జిల్లాలో 46 జడ్పీటీసి, ఎంపిపిల రిజర్వేషన్లను మార్చాలి. దీనివల్ల ఈ 12 పంచాయతీల్లో జడ్పీటీసి, ఎమ్పీటీసి, పంచాయతీ ఎన్నికలు యథావిధిగా జరిగిపోతాయి. పంచాయతీ కొత్త కార్యవర్గాలొచ్చాక మళ్లీ గ్రేటర్ నెల్లూరులో కలుస్తామని కొత్త ప్రతిపాదనలు పంపాక ఈ విషయాన్ని పరిశీలిస్తారు. గ్రేటర్ నెల్లూరు ప్రతిపాదనలతో వీటిలో కలుస్తాయన్న 12 పంచాయతీల్లో భూమి విలువలు గత రెండు వారాలుగా విపరీతంగా పెరిగిపోయాయి. ప్రతిపాదన వెనక్కు మళ్లడంతో రియల్ ఎస్టేట్ మార్కెట్ కుప్పకూలి పోవడం ఖాయం.

ప్రభుత్వ పరీక్షల నిర్వాహకుని సస్పెన్షన్

అవినీతికి మారుపేరైన నెల్లూరు

12 పంచాయతీల విలీనానికి బ్రేక్

డిఇఓ కార్యాలయంలోని ప్రభుత్వ పరీక్షల నిర్వాహక అసిస్టెంట్ కమిషనర్‌గా పని చేస్తుండిన ఎ.చంద్రశేఖర్‌ను సస్పెండ్ చేస్తూ విద్యాశాఖ డైరెక్టర్ జి.వి.సుబ్బారావు ఆదేశాలు జారీ చేశారు. ఈ అధికారి చేసిన అవినీతి కార్యకలాపాలపై విచారణ జరిపేందుకు నియమితులైన డైట్ ప్రిన్సిపాల్ ఆంజనేయులు ప్రభుత్వానికి తన నివేదిక సమర్పించక ముందే ఈ సస్పెన్షన్ ఉత్తర్వులొచ్చాయి. చంద్రశేఖర్ సెవెన్త్, టెన్త్ పరీక్షలకు హాజరయ్యే ప్రయివేటు స్కూళ్ల విద్యార్థుల నామినల్ రోల్స్ ఇవ్వను డిమాండ్ చేసి మరీ వెయ్యి నుంచి రెండు వేల రూపాయలు పుచ్చుకొనేవాడు. ఫలితాల వివరాలు ఇవ్వను సైతం ఈ అధికారి చేతులు తడపాలి. ప్రభుత్వ పరీక్షల నిర్వహణ పద్ధులోనూ లక్షలాది రూపాయలు, స్కూళ్లవద్ద ఏడాదికి 20లక్షలు మామూళ్లు తీసుకొనేవాడాయన. లంచం ఇవ్వని వారిని ముప్పతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగించేవాడు. ఈ యేడాది లంచమివ్వలేదని నెల్లూరు ఉస్మాన్‌సాహెబ్ పేటలోని రాఘవ స్కూల్ విద్యార్థుల సెవెన్త్ క్లాస్ నామినల్ రోల్స్ ఇవ్వక, ఫలితాలు ప్రకటించక 63 మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడాడు. నగరంలోని రెండు స్కూళ్లకే గత మూడేళ్లుగా సెవెన్త్ ఫస్ట్ ర్యాంకులు రావడం వెనుక చంద్రశేఖర్ హస్తమున్నట్లు ఆరోపణలున్నాయి. చంద్రశేఖర్ వ్యవహారంపై ప్రయివేటు పాఠశాల

తొరవ 11వ పేజీలో

క్రిస్టియన్ ఆస్తులకు విముక్తి ఎప్పుడు?

నెల్లూరు నగరంలో దురాక్రమణకు గురైన క్రిస్టియన్ ధార్మిక సంస్థలు, విద్యా సంస్థల ఆస్తులను శాసనసభా కమిటీ గుర్తించింది. 30తేది నెల్లూరు వచ్చిన ఈ కమిటీ తొలుత కలెక్టర్ రవిచంద్ర, ఇతర అధికారులతో గోల్డన్ జూబ్లీ హాల్‌లో సమావేశమయ్యింది. అనంతరం సర్వోదయ కాలేజి, సిఎఎం పాఠశాల, ఎమ్మార్వో కార్యాలయం వెనుక, సింహపురి హోటల్, అమెరికన్ ఆస్పత్రి, రమేష్‌రెడ్డి నగర్‌లలో దురాక్రమణలకు గురైన క్రిస్టియన్ ఆస్తులను గుర్తించింది. వీటి విలువ 50 కోట్లని కమిటీ అంచనా వేసినా అంతకన్నా ఎక్కువేనని చెప్పాలి. అమెరికన్ ఆస్పత్రిని డాక్టర్ దేవరాజ్ వూలా అమ్మ చూస్తున్నారని క్రిస్టియన్ మత పెద్దలు కమిటీకి ఫిర్యాదు చేశారు. సర్వోదయ కళాశాల నిర్వాహకులు సైతం ఒకటిన్నర ఎకరా క్రిస్టియన్ ధార్మిక సంస్థల ఆస్తి ఆక్రమించడం పట్ల శాసననసభా కమిటీ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసింది. సిఎఎం స్కూల్ ప్రాంతం

తొరవ 11వ పేజీలో

పర్సంటేజీలకే పెద్ద పీట

పంచాయతీరాజ్ శాఖలో పర్సంటేజీలు చెల్లించిన వారికే పెద్ద పీట వేస్తున్నారు. ఎవరికువ పర్సంటేజీలు చెల్లిస్తే వారికే బిల్లులు చెల్లించే పరిస్థితి నెలకొని వుంది. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో రోడ్ల నిర్మాణం, చెరువుల్లో పూడికతీత, కాలువల మరమ్మత్తులు, పాఠశాలలు, కమ్యూనిటీ భవనాలు, బస్సు షెల్టర్ల నిర్మాణం వంటి పనులు జరుగుతున్నాయి. జరిగే

పంచాయతీరాజ్ శాఖ తీరిది

అభివృద్ధి పనులను వర్క్ ఇన్‌స్పెక్టర్ స్థాయి నుంచి ఎఇ స్థాయి అధికారి వరకు పర్యవేక్షించాలి. డిఇ, ఇఇ స్థాయి అధికారులు అంతిమంగా పనులు తనిఖీ చేసి ఎంబుక్‌లో రికార్డు చేయడం ద్వారా కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించాలి. గతంలో 5శాతం కమీషన్ తీసుకొనే అధికారులు ప్రస్తుతం 15 నుంచి 20 శాతం కమీషన్లు అడుగుతున్నారు. అడిగిన మొత్తం ఇవ్వని వారి బిల్లులు చేయకుండా నెలల తరబడి తిప్పుకోవడం రివాజుగా మారింది. కాంట్రాక్టర్ల మధ్య పోటీతో తక్కువ ధరకు కోట్ చేసి పనులు దక్కించుకొని, ఎక్కువ పర్సంటేజీలు ఇవ్వాల్సి రావడంతో అంతిమంగా పనుల్లో నాణ్యత తగ్గిపోతుంది. జిల్లా కలెక్టర్ మెతక తనాన్ని ఆసరాగా చేసుకొని పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది పేట్రేగి పోతున్నారు.

ఉదయగిరుల్లో ఎన్నికల గాలి

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్ల ప్రక్రియ ఖరారు కావటంతో ఉదయగిరి నియోజక వర్గం రాజకీయాలు గరంగరంగా మారుతున్నాయి. ప్రధాన రాజకీయ పక్షాలైన అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ వారిలో ఈ వేడి మరింత అధికంగా రాజుకొన్నది. సిపిఎం, బిజెపి వంటి చిన్న పార్టీలు కూడా సందట్లో సడేమియా చందంగా పదవులు పొందాలని ప్లాన్లు వేస్తున్నాయి. జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజక

అన్నీ పార్టీల్లో ఉత్సాహం

వర్గాలకు సంబంధించి ఉదయగిరి ఓసి మహిళలకు, సీతారాంపురం, వరికుంటపాడు, వింజమూరు మండలాలు ఓసి జనరల్‌కు, మర్రిపాడు, దుత్తలూరు బిసిలకు రిజర్వు చేశారు. దీంతో రాజకీయ పార్టీల్లో పదవుల కోసం రాపిడి ఎక్కువయ్యింది. సీతారాంపురంలో కాంగ్రెస్ నుంచి సిట్టింగ్ జడ్పీటీసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి, తెలుగుదేశం నుంచి కల్లూరి రమణారెడ్డి, వరికుంటపాడులో కాంగ్రెస్ నుంచి శ్రీనివాసులు నాయుడు, తెలుగుదేశం నుంచి రమణయ్య, వింజమూరులో గణపం బాలకృష్ణారెడ్డి

తొరవ 8వ పేజీలో



సంగం బహిరంగ సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి. ప్రక్కన కోవూరు ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి కూడా వున్నారు.

పి.జిలో ఈజీ కాపీయింగ్

బుచ్చిరెడ్డిపాళెంలో ఇటీవల నాగార్జున విశ్వవిద్యాలయం దూర విద్యలో భాగంగా నిర్వహించిన పోస్ట్ గ్రాడ్యుయేషన్ పరీక్షల్లో మాస్ కాపీయింగ్ జరిగింది. పరీక్షల నిర్వాహకులు, స్కూళ్ల యాజమాన్యాలు కుమ్మక్కవ్వడంతో ఈ అక్రమ వ్యవహారం సాఫీగా సాగిపోయింది. కాపీ కొట్టిన వారంతా ఇప్పటికే టీచర్లుగా పని చేస్తున్న వారు కావడం గమనార్హం. బుచ్చి మండలం రామచంద్రాపురంలోని గుత్తికొండ శ్రీరాములు డిగ్రీ కళాశాలకు నాగార్జున విశ్వవిద్యాలయం దూరవిద్య సెంటర్‌గా అనుమతిచ్చింది. చుట్టుప్రక్కల ప్రాంతాల్లో బాగా ప్రచారం జరగడంతో 200 మందికి పైగా ఎంఏ, ఎమ్మెస్సీ, ఎంబిఏ, ఎంకాం, కంప్యూటర్ కోర్సులలో చేరారు. వీరందరికీ ఈనెల 20తేది నుంచి పరీక్షలు ప్రారంభమయ్యాయి. బుచ్చిలోని డిఎల్ఎన్ ప్రభుత్వ పాఠశాలను యూనివర్శిటీ పరీక్షా కేంద్రంగా ఎంపిక చేసింది. పరీక్షలు వ్రాసేది అయ్యవార్లు కావడంతో పరీక్షల నిర్వహణకు పరిశీలకురాలుగా వచ్చిన మహిళా ప్రిన్సిపాల్, స్కూల్ సిబ్బంది యాజమాన్యాలను డబ్బుతో సంతృప్తి పర్చారు. దర్జాగా గైడ్స్, నోటు పుస్తకాలు పెట్టుకొని పరీక్షలు వ్రాశారు. ఈ విషయం ఆ నోట ఈనోట బయటకు పొక్కడంతో ఇన్విజిలేషన్ బాధ్యతలను గుత్తికొండ శ్రీరాములు డిగ్రీ కళాశాల సిబ్బందికి అప్పజెప్పారు. వాస్తవానికి ఈ కాలేజి సిబ్బందికి మంచి పేరుంది. వీరు మెరుగైన ఫలితాలను దృష్టిలో పెట్టుకొని చూసీ చూడనట్లు వ్యవహరించడంతో ఈ పరీక్షలు నామ్‌కేవాస్తే అయ్యాయి. నాగార్జున విశ్వవిద్యాలయం నిర్వాహకులు స్పందించి ఈ పరీక్షలను రద్దు చేయాల్సిన అవసరం ఎంతైనా వుంది.

(బుచ్చిలో బరితెగింపు)

ఒకర్ని చేర్పిస్తే... మరొకరికి ఫ్రీ అడ్మిషన్!

బుచ్చిరెడ్డిపాళెంలోని ప్రయివేటు కళాశాలల మధ్య అడ్మిషన్ల పోటీ మరీ ఎక్కువై పోయింది. దీని మూలంగా ఒక రిపై మరొకరు దుష్ప్రచారం చేసుకోవడంతో పాటు ఒక అడ్మిషన్‌కు మరొక అడ్మిషన్ ఉచితంగా ఇస్తామని ప్రచారం చేసుకొంటున్నారు. వీధి వీధి, గడప గడప పను ఎన్నికల్లో మాదిరి స్కూళ్ల యాజమాన్యాలు ఎక్కి దిగుతున్నాయి. బుచ్చిరెడ్డిపాళెంలో గుత్తికొండ శ్రీరాములు, సిద్ధార్థ, విజ్ఞానజ్యోతి జూనియర్ కళాశాలలు నడుస్తున్నాయి. సిద్ధార్థ జూనియర్ కాలేజీని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులే నడుపుతున్నారు. పదవ తరగతి పరీక్షా ఫలితాలు వెలువడగానే స్కూళ్ల యాజమాన్యాలు వీధుల్లో పడ్డాయి. పిల్లల తల్లితండ్రులను రకరకాలుగా ప్రలోభ పెట్ట

తొరవ 8వ పేజీలో

ఎలక్ట్రానిక్ ఓటింగ్‌కు స్వస్తి

త్వరలో జరగనున్న జడ్పీ, మండల పరిషత్ ఎన్నికలకు పాత పద్ధతిలో బ్యాలెట్ బాక్స్‌లనే వాడనున్నారు. రెండేళ్ల క్రితం జరిగిన అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను వాడారు. కాని ఈ మిషన్లను ఈ మధ్య కేరళ, తమిళనాడుల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు పంపారు. న్యాయపరమైన కారణాల వల్ల అవి రాను మరో ఆరు నెలలు పడుతుంది. దీని

స్థానిక సంస్థలకు బ్యాలెట్ బాక్సులు

మూలంగా జడ్పీ, మండల ఎన్నికలకు బ్యాలెట్ పేపర్లు ముద్రించక తప్పదు. ఇవిఎంలు వాడకం లోనికి రావడంతో బ్యాలెట్ బాక్స్‌ల అవసరం లేదని దాలా చోట్ల మండల కార్యాలయాల్లో ఏదో మూల విసిరి పారేసి వున్నారు. వీటన్నింటికి రంగులు వేసి మరమ్మత్తులు చేసే తతంగం రెవెన్యూ అధికారులు వెంటనే మొదలెట్టక తప్పదు.

మత్తు దిగేలా చేస్తున్న రేట్లు!

బ్రాందీషాపులు, బార్ల నిర్వాహకులు అవినీతి అక్రమాలకు పాల్పడితే అడ్డుకోవాల్సిన ఎక్సైజ్ శాఖనే కావలిలో మద్యం రేట్లు పెంచుకొని అమ్ముకొనేలా ఒప్పందం కుదిర్చింది. కావలిలో మూడు బ్రాందీషాపులు, 12 బార్లున్నాయి. అందరూ సిండికేట్ అయ్యి

తొరవ 8వ పేజీలో

రైతులపాలిట రాబందులు

రాజశేఖర్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రైతుపక్షపాతినంటూ ఓ వైపు గొప్పలకు పోతుంటే అధికారుల వ్యవహార శైలి మాత్రం అదే రైతన్నల పాలిట రాబందులను తలపింప జేస్తున్నది. మర్రిపాడు మండలంలో రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల సంగతి చూస్తే రైతుల్ని వీరు పెట్టే బాధల్ని చూసే వారెవరికైనా కొట్టాలన్నంత కోపం వస్తుంది. మర్రిపాడు మండలంలో రైతులకున్న భూమి హక్కుల్ని నిర్ధారిస్తూ పట్టాదారు పాసు పుస్తకాలను ఆరు వందల

మర్రిపాడు రెవెన్యూ అధికారులు

మంది రైతులకు కేటాయింపు చేశారు. ఇప్పటికిప్పుడు అర్హత వున్న రైతులకు ఈ పుస్తకాలిచ్చినా నాలుగు వందల మంది వరకూ వుండవచ్చని ఒక అంచనా. మిగిలిన రెండు వందల పుస్తకాలు రాబోయే రోజుల్లో కేటాయించవచ్చు. కానీ ఇన్ని పుస్తకాలు మర్రిపాడు ఎమ్మార్వో చేతికిచ్చి రైతులకు పంపిణీ చేయమని చెప్పినా ఆయన మాత్రం రూల్సు గీల్సు పట్టించుకోకుండా తన వీరువాలో పెట్టి తాళం బిగించి కూర్చొన్నాడు. లబ్దిదారుడు నేరుగా వచ్చి అడిగితే తానే వారికి ఆ పుస్తకాలిస్తానని భీష్మించుకు

తొరవ 8వ పేజీలో

బార్ల కోసం బార్లా తెరచిన ఎక్సైజ్ రూల్స్

నెల్లూరులో నిబంధనలకు పాతర వేసి మరికొన్ని బ్రాందీషాపులకు అనుమతివ్వాలని ఎక్సైజ్ శాఖ ప్రణాళికలు రచిస్తుంది. నగరంలో ప్రస్తుతం 42 బార్లు, 16 బ్రాందీషాపులున్నాయి. ఈసారి 70 నుంది 80 బార్లకు లైసెన్స్ ఇవ్వాలని అధికారులు సిద్ధమవుతున్నారు. గతంలో గుడికి, బడికి 100 మీటర్ల దూరంలో బ్రాందీషాపు, బార్ వుండాల్సి వుండగా కొత్త నిబంధనల్లో 50 మీటర్లగా కుదించారు. షాపుల లైసెన్స్ ఫీజు తగ్గిస్తుండడం నగరంలో 100 బ్రాందీషాపులు అయ్యేట్లున్నాయి. ప్రతి గ్రామానికో బ్రాందీషాపుకు లైసెన్స్ ఇవ్వబోతున్నారు. జిల్లాలో ప్రతి సిక్కం మూడు కోట్ల రూపాయల మద్యం అమ్ముతున్నారు. షాపులు పెంది దీన్ని ఐదు నుంది ఆరు కోట్లు చేయాలని ఎక్సైజ్ శాఖ భావిస్తుంది. ప్రజలు మంచినీళ్లకు ఇబ్బంది పడితే పడ్డారు మద్యానికి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లుంది. షాపులను చేజిక్కించుకోను బ్రాందీషాపుల సిండికేట్ ఇప్పటి నుంచే సమావేశాలు మొదలెట్టింది.

బడికి, గుడికి దగ్గరగా బ్రాందీ షాపులు

అల్లూరు మండలాల్లో మిశ్రమ ఫలితాలు!

మండల వ్యవస్థ ఏర్పాటైనప్పటి నుంది అల్లూరు నియోజక వర్గంలోని మండలాల్లో గెలుపు ఓటములు పరిశీలిస్తే ఎక్కువగా మిశ్రమ ఫలితాలే కనపడతాయి. నియోజక వర్గం ఏర్పడినప్పటి నుంచి ఒకే పార్టీ వైపు మొగ్గని విలక్షణ శైలి అల్లూరు నియోజక వర్గం ప్రజలది. 1987లో మండల వ్యవస్థ తొలిసారి ఏర్పడినపుడు నియోజక వర్గంలో అల్లూరు, దగదర్తి, బోగోలు, బుచ్చిరెడ్డిపాళెం మండలాలుగా ఏర్పడ్డాయి. అల్లూరు మండలాధ్యక్షుడుగా తెలుగుదేశం పార్టీకి చెందిన తలపల వెంకటరత్నం, బోగోలు మండలాధ్యక్షునిగా సిపిఎంకు చెందిన శ్రీరాములు, బుచ్చి, దగదర్తి మండలాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన మేనకూరు రాధాకృష్ణారెడ్డి, చేముల ఆదిశేషయ్య మండలాధ్యక్షులయ్యారు. 1995లో జరిగిన ఎన్నికల్లో బుచ్చి,

తొరవ 11వ పేజీలో

GREEN MEDOWS GREEN MEDOWS GREEN MEDOWS GREEN MEDOWS
నెల్లూరులో ప్లాట్లు అమ్మకమునకు కలవు
A.P.లో ప్రముఖ పారిశ్రామిక కేంద్రంగా డెవలప్ అవుతున్న నెల్లూరు సిటీలో అత్యాధునిక వసతులతో అంతర్జాతీయ స్టాండర్డ్‌తో డెవలప్ చేయబడిన
D.T.P.అప్రూవ్డ్ ప్లాట్లు
GREEN MEDOWS లో
అమ్మకమునకు కలవు.
(కొద్ది ప్లాట్లు మాత్రమే కలవు)
వివరములకు
Cell: 98480 36066
98480 13635
www.nelloregreenmedows.com
GREEN MEDOWS GREEN MEDOWS GREEN MEDOWS GREEN MEDOWS

నెల్లూరు వుబ్బరిలు విశేషములు

ముఖ్యమంత్రి రాక

గత వారం సంగం గ్రామానికి వచ్చిన ముఖ్యమంత్రి మళ్లీ 3, 4 తేదీల్లో జిల్లాలో పర్యటించనున్నారు. 3తేది సాయంత్రం జమ్మలమడుగు నుంచి హెలికాప్టర్‌లో రాపూరు చేరుకొని పలు పథకాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. వీటిలో సోమశిల – స్వర్ణముఖి లింకు కాలువ, కనుపూరు కాలువ ఆధునీకరణ, తెలుగుగంగ ముంపు బాధితులకు పక్కా గృహాల నిర్మాణం, నాబార్డు నిధులతో రోడ్ల నిర్మాణం, ముంపు బాధితుల పునరావాస కాలనీలకు మంచినీటి పథకం, ఇంటిగ్రేటెడ్ మండల కార్యాలయం కాంప్లెక్స్ నిర్మాణ పథకాలున్నాయి. అనంతరం హైస్కూల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసే బహిరంగ సభలో పాల్గొని, నెల్లూరు ఆర్‌అండ్‌బి అతిథి గృహానికి చేరుకొంటారు. రీఫ్రెష్ అయ్యి మాగుంట లేఔట్‌లోని లోయర్ వార పత్రిక నూతన కార్యాలయ భవనాన్ని ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమం అయ్యాక రాత్రికి ఆర్‌అండ్‌బిలో బస చేస్తారు. 4తేది ఉదయం మాజీ ఎమ్మీ మాగుంట సుబ్బరామిరెడ్డి ఇంటి ప్రక్కన నిర్మించిన పురాతత్వశాఖ ప్రదర్శనశాలను ప్రారంభించి పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో హెలికాప్టర్ ఎక్కి కలిగిరి వెళతారు. సోమశిల ఉత్తర కాలువ పొడిగింపు, చినక్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులకు శంకుస్థాపన చేసి బహిరంగ సభలో మాట్లాడి హైదరాబాద్‌కు బయలుదేరి వెళతారు.

జనార్దనరెడ్డి

మాజీ ముఖ్యమంత్రి, విశాఖపట్నం ఎమ్మీ నేదురుమల్లి జనార్దనరెడ్డి 2తేది నెల్లూరు వస్తున్నారు. 5తేది వరకు జిల్లాలోనే వుంటారాయన.

నెల్లూరులో పెచ్చు పెరిగిన దౌర్జన్యం

నెల్లూరు నగరంలో దౌర్జన్యకర సంఘటనలు ఇటీవల పెచ్చు పెరిగి పోతున్నాయి. మే 29తేది బెంగుళూరు వెళ్లేందుకు మద్రాస్ బస్టాండ్ వద్ద నిలబడి వున్న హైటెక్ బస్సులో 15 మంది యువకులు జొరబడి ప్రయాణీకులను అకారణంగా చితకబాదారు. 31తేది నెల్లూరీయుడు హైకోర్టులో ప్రముఖ న్యాయవాది పట్టాభి, రైల్వేస్టేషన్‌లో చార్మినార్ ఎక్స్‌ప్రెస్ దిగి వస్తుండగా ఆయన చేతిలో ల్యాప్ టాప్ కంప్యూటర్‌ను ఓ ఆగంతకుడు లాక్కెళ్లే ప్రయత్నం చేశాడు. రౌడీలు, దొంగలకు పోలీసంటే భయం లేకుండా పోవడం వల్లే ఇటువంటి సంఘటనలు చోటు చేసుకొంటున్నాయి.

ఓటర్ల లిస్టులో పేర్ల చేర్పుకు నియమం

పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని ఓటర్ల లిస్టులో కొత్త ఓటర్లుగా నమోదవ్వను ఏప్రిల్ 25తేదీలోగా దరఖాస్తు చేసుకొన్న వారికి అవకాశమివ్వాలని జిల్లా యంత్రాంగం నిర్ణయం తీసుకొంది. ఆ తర్వాత అందిన దరఖాస్తులను జూన్ నెల చివరి వారంలో పరిశీలించే అవకాశం వుండడంతో వీరికి ఓటర్ల జాబితాలో చోటు దొరకదు. ఓటర్ల జాబితాలో గందరగోళం జరిగిందని ఫిర్యాదులొచ్చిన కొదవూరు మండలం దామేగుంట గ్రామ విషయమై అల్లూరు ఎమ్మార్వో భక్తవత్సలరెడ్డిని విచారణాధికారిగా నియమించారు.

అమాయకుడ్ని జైలుపాలు చేశారు

రాకెట్ ప్రయోగ కేంద్రం శ్రీహరికోటలోని కొన్ని భవనాల ప్లాన్ల జెరాక్స్ కాపీలతో దొరికిన టెంపరరీ వుద్యోగి షాకీర్ అహ్మద్ జైలు పాలయ్యాడు. ముత్తుకూరు మండలం బ్రహ్మదేవానికి చెందిన షాకీర్ తాత షార్‌లో డ్రైవర్‌గా పనిచేస్తుండడంతో ఇతను ఇక్కడ తాత్కాలికంగా పనిలో చేరగలిగాడు. షాకీర్‌కు అక్షరజ్ఞానం లేదు. 26తేది డ్యూటీ నుంచి వస్తూ జేబులో అక్కడ దొరికిన కాగితాలు పెట్టుకొని వచ్చిడట. షార్ భద్రతా దళం వీటిని ప్రయోగ క్షేత్రంలోని కొన్ని బిల్డింగుల స్కెచ్‌లుగా భావించి అతన్ని అదుపులోకి తీసుకొన్నారు. జిల్లా పోలీసులు, ఎలక్ట్రానిక్ మీడియా రంగంలోకి దిగి షాకీర్‌ను ఏకంగా ఐఎస్ఐ ఏజంట్‌ను చేసేశారు. పోలీసు విచారణలో షాకీర్ నేరం రుజువు కాకపోయేసరికి చిన్నకేసు పెట్టి జైలుకు పంపారు. మొత్తం మీద మీడియా అత్యుత్సాహం ఒక అమాయకుడ్ని జైలు పాలు చేసింది. షార్ ఇంజనీర్లు అత్యంత భద్రతా పరమైన ఫైళ్లు కూడా ఇళ్లకు తీసుకెళ్లి చూస్తారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఈ వ్యవహారమై ఇస్రో అధికారులు విచారణకు ఆదేశిస్తే బాగుంటుంది.

ఫోన్లలో వేధిస్తుండిన విద్యార్థి అరెస్ట్

నెల్లూరు హరనాథపురానికి చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థి ఒకరు, కాయిన్ బాక్స్ నుంచి ఫోన్లు చేసి మహిళలను వేధించే అలవాటు చేసుకొన్నాడు. ఒకటిన్నర సంవత్సరంగా నగరంలో పలువురు మహిళలను ఫోన్లలో మానసికంగా హింసించిన ఈ విద్యార్థి చెన్నై నుంచి చేసిన ఫోన్ పట్టించింది. ఈ విద్యార్థిపై కేసులు నమోదు చేయవద్దని నగర సిఐ రాంబాబుపై ఒత్తిళ్లు వచ్చినా లొంగక జైలుకు పంపారు.

స్వంత గూటికి గోవర్దన్‌రెడ్డి

జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛేర్మన్ ఎర్రంరెడ్డి గోవర్దన్‌రెడ్డి మే 31తేది తెలుగుదేశం పార్టీలో చేరారు. 17 ఏళ్ల పాటు తెలుగుదేశం పార్టీలోనే వుండిన గోవర్దన్‌రెడ్డి రెండేళ్ల క్రితం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆదాల ప్రభాకర్ రెడ్డితో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. కాని అక్కడ ఇమడ లేక మళ్లీ స్వంత గూటికి చేరుకొన్నారు.

ఐఐటిలో నారాయణ జయకేతనం

మే 31తేది ప్రకటించిన ఐఐటి – జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో నెల్లూరు నారాయణ కోచింగ్ సెంటర్ విద్యార్థులు అబ్బుర పరిచే ఫలితాలు సాధించారు. ఓపెన్ కేటగిరీలో కావలికి చెందిన బి.శేష పవన్ శ్రీనాథ్ ఆలిండియా స్థాయిలో

కొరవ 7వ పేజీలో

జిల్లా పరిషత్

2వ పేజీ కొరవ

నుంచి తప్పించడానికి సోదరులిద్దరూ ప్రయత్నిస్తున్నారు. దీనివెనుక రాజకీయ మర్మం ఏమిటో తెలియదు. కాకాడి గోవర్దనరెడ్డి ఒకరకంగా ఆనం కుటుంబ సభ్యుడి క్రింద లెక్క. ఆయన తండ్రి కాకాడి రమణారెడ్డి ఆనం కుటుంబాన్ని గత నలభై ఏళ్లుగా కనిపెట్టుకుని వున్నాడు. ఆనం సంజీవరెడ్డికి చివరి వరకు రామభక్త హనుమాన్‌గా మెలిగాడు. ఆ తర్వాత ఆ కుటుంబం పట్ల అంతకంటే విధేయత చూపుతున్న వాడు గోవర్దనరెడ్డి. అటు వంటి వాడి పేరు ముందుకు వస్తే సోదరులిద్దరూ వెనక్కు నెట్టాలని చూడడం ఆశ్చర్యం కల్గించే విషయం.

కొత్త అభ్యర్థిని వెతకడం కంటే, మొన్నటి శాసనసభ ఎన్నికలలో టిక్కెట్ రాకనో, ఓడిపోవడం వల్లనో ఖాళీగా వున్న సివి శేషారెడ్డి, డాక్టర్ సుందరరామరెడ్డి వంటి వారినెవరినైనా అభ్యర్థిగా పెట్టవచ్చు కదా అన్నది ఒక ప్రతిపాదన. ఇందుకు సివి శేషారెడ్డి గారు సుతరాము ఇష్టపడే సూచన కన్పించడం లేదు. ఆయన మనసంతా ఎమ్మెల్సీ పదవిపై వుంది. సుందర రామరెడ్డి గారు పోటీకి సిద్ధపడతాడు కానీ, ఎమ్మెల్యేలలో ఎంతమంది ఆయన్ను సమ్మతిస్తారు అన్నది అనుమానమే.

మొత్తం మీద కాంగ్రెస్‌లో ఒక రకమైన అయోమయం నెలకొని వుంది ఇప్పుడు. జనరల్ స్థానం కాబట్టి, అభ్యర్థి ఎవరో ముందుగానే నిర్ణయం తీసుకోక తప్పదు. ఖర్చుతో కూడుకున్న ఎన్నిక కావడం; చీలికలు పేలికలుగా వున్న ఎమ్మెల్యేలందరినీ సమన్వయం చేసుకోగల్గిన శక్తి అవసర పడడం అందుకు కారణం.

జిప ఛేర్మన్‌గా ఎన్నిక కావాలంటే, ముందు జడ్పీటీసి సభ్యుడిగా గెలవాలి. ఈసారి రిజర్వేషన్లలో జనరల్ జడ్పీటీసి స్థానాలన్నీ ఎవరో పనిగట్టుకుని విసిరేసినట్లు జిల్లా మారుమూలలలో మాత్రమే జనరల్ సీట్ల కేటాయింపు జరిగింది. ఆనం రామనారాయణరెడ్డి, ఆదాల ప్రభాకరరెడ్డి, జిల్లామంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ తదితరుల నియోజక వర్గాలలో ఒక్క స్థానం కూడా జనరల్ కోటా క్రిందకు రాలేదు. జనరల్ క్రింద రిజర్వేషన్ కల్గిన సీతారామపురం, దొరవారిసత్రం, బుచ్చిరెడ్డిపాళెం, వింజమూరు, కలిగిరి, సంగం వంటి స్థానాలలో జిప ఛేర్మన్ స్థాయి కల్గిన అభ్యర్థులెవరూ కాంగ్రెస్‌కు లేరు. అందువల్ల కాంగ్రెస్ పార్టీకి ముందుగానే ఛేర్మన్ అభ్యర్థిని ఎంపిక చేసుకోవడం తప్పనిసరి. అట్లా ఎంపిక చేసుకుని, ఎక్కడో ఒక దగ్గర నిలబెట్టి గెలిపించుకుంటే తప్ప ఛేర్మన్ ఎన్నిక సాఫీగా సాగదు. అంత ముందుగా ఛేర్మన్ అభ్యర్థిని ఏకాభిప్రాయంతో నిర్ణయించుకోవడం అలివయ్యే పనా అన్నది ప్రశ్న. ముఖ్యమంత్రి, నేదురుమల్లి జనార్దనరెడ్డి కలిసి మాట్లాడుకుని, ఏదో ఒక నిర్ణయానికి వచ్చి, ఎమ్మెల్యేలందరికీ దాన్ని విధిగా పాటించి తీరాలని ఆదేశిస్తే తప్ప ఈ ఏకాభిప్రాయం జరిగే పనికాదు.

తెలుగుదేశం పార్టీ కూడా అభ్యర్థిత్వ నిర్ణయం చేయలేక పోతున్నది. ఛేర్మన్ పదవి పోటీకి తగిన స్థాయి కల్గిన వారు ఆ పార్టీలో చాలా మంది వున్నారు. వంటేరు వేణుగోపాలరెడ్డి, నల్లపరెడ్డి ప్రసన్నకుమారరెడ్డి, విజయరామరెడ్డి, వైటి నాయుడు తదితర పేర్లు ప్రముఖంగా విన్పిస్తున్నాయి. వీరందరికీ తమ తమ ప్రాంతాలలోనే ఖాయంగా గెలవగల్గిన జడ్పీటీసి స్థానాలు వుండడం ఒక అదనపు అవకాశం. అయితే ఇప్పటి వరకు ఆ పార్టీలో కూడా పోటీకి ఎవరూ ముందుకు రాలేదు. ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ఈ ఎన్నిక పట్ల చూపుతున్న పట్టుదల తెలుగుదేశం వాదులలో ఒక విధమైన భయాందోళనలు ప్రేరేపిస్తున్నది. ఎట్టిన గెలవాలి అనే పట్టుదలతో సిఎం గట్టిగా పట్టుబడితే కాంగ్రెస్‌ను నిలవరించడం కష్టం అన్నది వారి భయం. అధికారంలో లేము కాబట్టి, చేతి చమురు వదిలించుకుని పోటీ చేయాల్సి వస్తుందన్నది మరొక భయం. చంద్రబాబు నుంచి ఖర్చు విషయంలో ఏదో ఒక హామీ వస్తే తప్ప ఆ పార్టీకి సరైన అభ్యర్థి దొరకడం చాలా కష్టం. ఆయన అందుకు సిద్ధపడుతాడా అన్నది వేచి చూడాలి. తెలుగుదేశం జిల్లా కార్యనిర్వాహకుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాత్రం పంకు పట్టుతో కన్పిస్తున్నాడు. జిల్లా వ్యాప్తంగా పార్టీ కార్యకర్తలను సమాయత్తం చేయగలిగితే ఈసారి జిపను తెలుగుదేశం స్వంతం చేయవచ్చునన్న ఆశ ఆయనలో పుష్కలంగా కన్పిస్తున్నది. అందువల్లనే ఒంటరి పోరాటం అని తెలిసి కూడా ముగ్గులోకి దిగాడు. అన్ని జడ్పీటీసి స్థానాలలో గెలుపు అవకాశం వున్న అభ్యర్థుల కోసం తెగ వెతుకుతున్నాడు. శాసనసభ ఎన్నికలలో ఓటమి తర్వాత తెలుగుదేశం అనాధ పలె మారిపోయిన కావలి, గూడూరు, వెంకటగిరి వంటి నియోజక వర్గాల బాధ్యత మొత్తం తన మీద వేసుకుంటున్నాడు. కాంగ్రెస్ ఎమ్మెల్యేల మధ్య సఖ్యత ఎంత వరకు ఫలిస్తుంది అన్నదానిపై ఆయన కృషి ఫలితాలు ఆధారపడి వుంటాయి.

జడ్పీటీసి, ఎంపిపి రిజర్వేషన్ వివరాలు

మండలం	జడ్పీటీసి	ఎంపిపి
1.సీతారామపురం	జనరల్	ఎస్సీ
2.ఉదయగిరి	జనరల్ మహిళ	ఎస్సీ
3.వరికుంటపాడు	జనరల్	ఎస్సీ మహిళ
4.దుత్తలూరు	బిసి	ఎస్సీ
5.మర్రిపాడు	బిసి	ఎస్సీ
6.వింజమూరు	జనరల్	బిసి
7.కలిగిరి	జనరల్	ఎస్సీ మహిళ
8.కొండాపురం	ఎస్సీ మహిళ	బిసి
9.కావలి	ఎస్సీ	జనరల్ మహిళ
10.జలదంకి	జనరల్	జనరల్
11.బోగోలు	ఎస్సీ మహిళ	జనరల్
12.కోవూరు	ఎస్సీ మహిళ	బిసి
13.కొడవలూరు	బిసి	ఎస్టీ
14.విడవలూరు	ఎస్సీ	జనరల్
15.దగదర్తి	బిసి	జనరల్ మహిళ
16.అల్లూరు	బిసి	జనరల్ మహిళ
17.బుచ్చిరెడ్డిపాళెం	జనరల్	ఎస్సీ మహిళ
18.సంగం	జనరల్	ఎస్సీ
19.ఆత్మకూరు	ఎస్సీ	బిసి మహిళ
20.ఎఎస్‌పేట	జనరల్	ఎస్సీ మహిళ
21.అనంతసాగరం	ఎస్సీ	జనరల్
22.ఇందుకూరుపేట	జనరల్ మహిళ	ఎస్టీ
23.తోటపల్లిగూడూరు	ఎస్టీ	జనరల్
24.నెల్లూరు	ఎస్సీ మహిళ	బిసి
25.వెంకటాచలం	ఎస్టీ	జనరల్ మహిళ
26.ముత్తుకూరు	ఎస్సీ	బిసి మహిళ
27.పొదలకూరు	జనరల్ మహిళ	ఎస్సీ
28.కలువాయి	ఎస్సీ	బిసి మహిళ
29.చేజర్ల	ఎస్సీ	జనరల్
30.రాపూరు	ఎస్టీ మహిళ	బిసి
31.సైదాపురం	జనరల్	బిసి
32.గూడూరు	బిసి మహిళ	జనరల్
33.మనుబోలు	బిసి	జనరల్
34.చిల్లకూరు	బిసి మహిళ	జనరల్
35.వాకాడు	ఎస్టీ	జనరల్
36.కోట	బిసి మహిళ	ఎస్టీ
37.చిట్టమూరు	బిసి	ఎస్టీ మహిళ
38.నాయుడుపేట	జనరల్ మహిళ	బిసి
39.పెళ్లకూరు	జనరల్	బిసి మహిళ
40.ఓజిలి	బిసి మహిళ	జనరల్
41.సూళ్లూరుపేట	బిసి	జనరల్ మహిళ
42.దొరవారిసత్రం	జనరల్	బిసి
43.తడ	జనరల్ మహిళ	జనరల్
44.వెంకటగిరి	ఎస్టీ మహిళ	ఎస్సీ
45.బాలాయపల్లి	బిసి	జనరల్ మహిళ
46.డక్కిలి	జనరల్ మహిళ	బిసి

జడ్పీటీసి-2006

కేటగిరి	పు/స్త్రీ	స్త్రీ	మొత్తం
ఎస్టీ	03	02	05
ఎస్సీ	07	04	11
బిసి	09	04	13
జనరల్	11	06	17
మొత్తం	30	16	46

ఎంపిపి-2006

కేటగిరి	పు/స్త్రీ	స్త్రీ	మొత్తం
ఎస్టీ	03	01	04
ఎస్సీ	07	04	11
బిసి	09	04	13
జనరల్	12	06	18
మొత్తం	31	15	46

ఒంగోలు రభస

మొదటి పేజీ తొరవ

మరింత శృంగభంగం అయ్యింది. నాతో మాట్లాడేది ఏముంది, మీరు ముఖ్యమంత్రినే అడగండి, కావాలంటే మీతో పాటు నేను కూడా వస్తాను అని చెప్పాడట రోశయ్య గారు. కలెక్టర్‌ను బదలీ చేయమని ముఖ్యమంత్రికి ఒక్క మాట చెప్పండి అని అడిగితే, నేను కూడా మీతో పాటు వస్తాను, మీతోనే కలిసి వుంటాను అని ఆయన తెలివిగా సమాధానం చెప్పడం ఎమ్మెల్యేలకు చిరాకు తెప్పించింది. కలెక్టర్, ఎస్పీలను రోశయ్య గారే కాపాడుతున్నారన్న అనుమానం గట్టిగా కల్గింది వారికి. దానితో ఒక ఎమ్మెల్యే ఆయన ఇంట్లోనే, ఆయన సమక్షంలోనే పెద్ద రభస సృష్టించాడట. మీరిట్లా మా చెవుల్లో పూలు పెట్టి ఆటలాడడం ఏమీ బాగా లేదు, ఎమ్మెల్యేల మాట కొంచం కూడా చెవికి ఎక్కించుకోకుండా మీ నిర్ణయాలు మీరు తీసుకుంటే ఇక మేమెందుకు ఎమ్మెల్యేలుగా వుండడం అని కోవగించుకున్నారట. వారంత రభస సృష్టిస్తున్నా రోశయ్య గారు తలక లేదు, పలక లేదు.

కలెక్టర్ ఉదయలక్ష్మి గారి మీద ముఖ్యమంత్రికి కూడా సదభిప్రాయం లేదని చెప్పున్నారు. గుంట్లకమ్మ ప్రాజెక్టు పనులను వేగిర పరచి, రేపటి ఖరీఫ్ సీజన్‌లో నీటి పారుదల సౌకర్యం కల్పించాలన్నది ముఖ్యమంత్రి నిర్దేశం. కానీ పునరావాస సమస్యలతో ఆ పని రోజు రోజుకూ మందగిస్తున్నదే తప్ప ముందుకు కదలడం లేదు. ముఖ్యమంత్రి ఒంగోలు జిల్లా పర్యటనకు వెళ్లినపుడు దీనిపై పెద్ద రాద్ధాంతం జరిగింది. ఒక దశలో కలెక్టర్ చెప్పే లెక్కలు నమ్మదగ్గవిగా లేవని ముఖ్యమంత్రే విసుక్కున్నాడు కూడా. అయితే కలెక్టర్ మీద ఎంత అయిష్టత వున్నా మంత్రి రోశయ్య గారి అనుమతి లేకుండా బదలీ చేయడం ముఖ్యమంత్రికి ఇష్టం లేదు. ఎమ్మెల్యేలందరినీ కాదని, ఒక్క రోశయ్య గారికి అంత ప్రాధాన్యత ఇవ్వడం కాంగ్రెస్ వాదులకు నచ్చడం లేదు.

టీఆర్ఎస్

మొదటి పేజీ తొరవ

రులు వస్తుంటే ముఖం తప్పించి గోడ చాటున, చెట్టు మాటున దాగుకొంటున్నారు. వైఎస్ హయాంలో తమ పార్టీకి సమాధి తప్పదన్న నిజం వారికి అర్థమై పోయింది. ఆ ప్రమాదం నుంచి పార్టీని తప్పించే సామర్థ్యం కెసిఆర్, నరేంద్రలకు లేదన్న నిజం కూడా బాగా తెలిసి వచ్చింది. దానితో ఏదో ఒకరకంగా కాంగ్రెస్ సీడన తల దాచుకుందామన్న ప్రయత్నాలు చేసుకుంటున్నారు టిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు.

ముఖ్యమంత్రి

మొదటి పేజీ తొరవ

చేయడానికి ఏ మాత్రం వెనుకాడలేదా యన. ఓటర్ల జాబితా రూపకల్పనలో ఆయన ఏకపక్ష ప్రవర్తనపై పెద్ద వివాదమే రగిలింది. తెలుగుదేశం ఎమ్మెల్యేలు తెల్ల కాగితంపై సంతకం పెట్టి ఇవ్వమన్నా వెనుకాడే వాడు కాదన్న పేరు వుంది ఆయనకు. అంత బహిరంగంగా ఒక పార్టీ పక్షం పని చేసిన వాడిని జిల్లా కలెక్టర్‌గా నియమిస్తే, మా పరిస్థితి ఏమిటి అని కడప జిల్లా కాంగ్రెస్ వాదులందరూ అభ్యంతరం చెప్పారు.

కృష్ణబాబు సంగతి వాళ్లకు బాగా తెలుసు. కానీ అటువంటి అధికారులను ప్రక్కన పెడితే నేనేదో కుల వివక్ష పాటిస్తున్నానని నింద వేస్తున్నారు. చంద్రబాబు సన్నిహితులైన వారిలో నలుగురైదుగురి నైనా కీలక స్థానాలలో నియమించకుంటే ఈ నింద నిజం వలె ప్రచారం అయ్యే ప్రమాదం వుంది. అందువల్ల కావాలనే కడప జిల్లాకు పంపుతున్నాను ఆయన్ను. ఆయన తన పాత పద్ధతులు, అభిమాన దురభిమానాలు వదలుకుని పనిచేస్తే ఇబ్బంది లేదు. ఆ మార్పు లేకుండా వుంటే మాత్రం, ఇది నా స్వంత జిల్లా కాబట్టి ఎప్పటికప్పుడు నేనే ఆయన పద్ధతులను సరిదిద్దే అవకాశం కల్గుతుంది. ఇటువంటి వారిని ఇతరత్రా జిల్లాలలో నియమిస్తే లేనిపోని ఇబ్బందులు వస్తాయి. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఇబ్బంది పడతారు. కలెక్టర్ వల్ల మీకు ఎటువంటి ఇబ్బంది రాకుండా నేను చూసుకుంటాను, అతడి మార్పు కోరవద్దు అని చెప్పాడట ముఖ్యమంత్రి. ఆయన అంత సుదీర్ఘంగా వివరణ ఇవ్వడంతో కడప కాంగ్రెస్ వారులందరూ బోరు కట్టేసుకుని బయటకు వచ్చేశారు.

నెల్లూరు ముచ్చట్లు

ఆవ పేజీ తొరవ


ఐదవ ర్యాంకు సాధించాడు. రిజర్వుడు కేటగిరీలో ఎ.లోకేష్ దుర్గా భారత్ దేశంలో మొట్ట మొదటి ర్యాంకు సాధించాడు. వరసింహకొండలోని నారాయణ ఐఐటి - జెఇఇ సంస్థలో శిక్షణ పొందిన 45 మంది విద్యార్థులు సీట్లు సాధించారు. నారాయణ విద్యా సంస్థల ఘనతను లోకానికి చాటి చెప్పారు. నెల్లూరీయుల ఘనతను ఐఐటి కోచింగ్ ద్వారా దేశమంతా చాటి చెబుతున్న నారాయణకు మా అభినందనలు.

స్వదేశాగమన శుభాకాంక్షలు





నెల్లూరు నుండి మొట్ట మొదటిసారిగా పాస్‌పోర్టు నుండి ఎయిర్ పోర్టు వరకు ఒకే సంస్థ సారథ్యంలో ఏర్పాటు చేయబడి దాదాపు 72 మంది 14 రోజుల పాటు సింగపూర్, బ్యాంకాక్, పటాయ, మలేసియా దేశాలతో పాటు, స్టార్‌క్రూజ్ (ట్రైటానిక్ తరహా షిప్)లో అత్యద్భుత ఆహ్లాదపు అనుభూతులను ఆస్వాదించి విహార వినోద యాత్రను విజయవంతంగా ముగించుకొని స్వదేశానికి తిరిగి వచ్చిన వాకర్స్ అసోసియేషన్ వారికి మరియు ఇతరులకు, ఈ పర్యటనను ఏర్పాటు చేయడంలో అహరహం శ్రమించిన **శ్రీ సాయి ఇంటర్‌నేషనల్ ట్రావెల్స్** మేనేజింగ్ డైరెక్టర్ **ప్రత్తి నరసింహం** గారికి ఈ విహారయాత్రకు సారథ్యం వహించిన నెల్లూరు బ్రాంచి **ప్రత్తి గోపాలకృష్ణ** (ప్రత్తి నూరి కుమారుడు) గారికి మా హృదయ పూర్వక అభినందనలు.



With Best Compliments from

జె.వి.రెడ్డి	జె.కె.రెడ్డి	జె.ఎస్.రెడ్డి	ఆదాల రాఘవరెడ్డి	ఆనం వెంకట క్రిష్ణారెడ్డి
పులగం బలరామరెడ్డి (హైదరాబాద్)	టి.ఆర్.భాస్కర్‌రెడ్డి (హైదరాబాద్)	పొన్నలూరు సీతారామరెడ్డి (హైదరాబాద్)	నెల్లూరు వినోద్‌రెడ్డి	సిద్దవరపు భాస్కర్‌రెడ్డి
కట్టంరెడ్డి గోపాల్‌రెడ్డి	గణేశం వరదారెడ్డి (హైదరాబాద్)	గాదంశెట్టి చంద్రశేఖర్	గాదంశెట్టి శ్రీనివాసరావు	శ్రీరాంశెట్టి సంతోష్‌కుమార్
కె.వి.రత్నం, రత్నం గ్రూప్	మోపూరు పెంచలయ్య	మేనకూరు వెంకటరమణారెడ్డి	వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి	శ్రీ సాయి ఇంటర్‌నేషనల్ ట్రావెల్స్ - స్టాఫ్ హైదరాబాద్ మరియు నెల్లూరు

SOTC™ World Famous Tours
You look at the World. We look after you.
మాని అధీకృత డీలర్

spicejet AIR DECCAN JET AIRWAYS THE JOY OF FLYING ఇండియన్ ఎయిర్‌లైన్స్ Indian Airlines

శ్రీ సాయి ఇంటర్‌నేషనల్ ట్రావెల్స్

నెల్లూరు. ఫోన్ : 2328678, 2331794

దిక్పాలకులు, అధిపతులు వాస్తు ప్రభావ పాలకులు!

డా॥మాసిలామణి చెన్నై

* వాస్తు శాస్త్రంలో దిక్పాలకుల విషయం తెలుసు. అధిపతుల గురించి వివరం ఎంటి?

తూర్పు దిక్కు పాలకుడు ఇంద్రుడు, అధిపతి సూర్యుడు. ఉత్తరం పాలకుడు కుబేరుడు, అధిపతి బుధుడు. పశ్చిమ పాలకుడు వరుణుడు, అధిపతి శని. దక్షిణ పాలకుడు యముడు, అధిపతి కుజుడు.

పి.శశికళ సికింద్రాబాద్

* పార్శ్వామిక వాదలు కేవలం వాస్తు వల్లే శుభాశుభాలకు గురవుతాయా?

వాస్తు సందేహాలు - సమాధానాలు
ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్ : 0861 - 5532337
4వ వీధి, గాయత్రినగర్
ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4.

వాస్తు ప్రభావంతో బాటు యజమానుల జ్యోతిషం ఫలితాలు కూడా ప్రభావం చూపిస్తాయి.

ఎన్.సూర్యనారాయణ నెల్లూరు

* వాస్తులో ఫలానా, ఫలానా దగ్గరుండాలి. అని ఎందుకంటారు?

వాస్తులో సమతూకం, పంచ భూతాలకు నిరోధం లేకపోవడం ముఖ్యం. ఇందువల్ల గృహానికి దక్కవలసిన ఫలితాలు దక్కుతాయి.



నెల్లూరులోని చిన్నారి హార్ట్ ఫౌండేషన్ నిర్వాహకుల్లో ఒకరైన శాంతిలాల్‌జైన్‌కు తన తల్లి చేజర్ల అంజనమ్మ ద్వారా 10వేల రూపాయల విరాళాన్ని అందిస్తున్న బొల్లినేని హాస్పిటల్‌లో ప్రముఖ గుండె డాక్టర్ సిఎస్.శ్రీనివాసరాజు.

కె.సరోజా జయరాజ్ నాయుడుపేట

* నైరుతిలో ప్లాస్టిక్ ట్యాంక్ పెట్టాము. అమరిక ఎలా వుండాలి?

ట్యాంకు దక్షిణ, పశ్చిమ ప్రహరీలకు మూడు అడుగుల దూరంలో వుండాలి. ట్యాంకు క్రింద 1.5 అడుగు అరుగుపై అమర్చడం మంచిది.

లెవి శాంభవి ఆత్మకూరు

* మా యింటికి ప్రవాహం దక్షిణ దిక్కుల్లో వున్నది? వీమన్నా ప్రమాదమా?

ఇంటి ప్రక్కన వున్న ప్రాకృతికాల ప్రభావం చెప్పగలం గాని, మీ యింటి తర్వాత కొన్ని వీధుల తర్వాత ప్రవాహం వుంది. దాని ఫలితం మీ యింటికి అన్వయించదు.

ఎం.తులసీబాలకృష్ణ గూడూరు

* ప్లాను వంపిస్తున్నాను. ఇంటిని ఎలా సరిదిద్దుకోవాలో తెలుపండి?

ప్లాను అస్తవ్యస్తంగా వుంది. గదులన్నీ గుహల్లా వున్నాయి. అంచేత సరిదిద్దలేము.

ఎన్నికల గాలి

5వ పేజీ కొరవ

కాంగ్రెస్ పార్టీ, తిప్పిరెడ్డి నారపరెడ్డి తెలుగుదేశం పార్టీల నుంచి పోటీ చేయవచ్చని ప్రచారం జరుగుతుంది. ఓసి మహిళలకు కేటాయించిన ఉదయగిరి జడ్పీటీసిలో అన్నపూర్ణ కృష్ణారెడ్డి, ఆర్లపడియ తిరుపతి రెడ్డి, మల్లు రవీంద్రారెడ్డి కుటుంబాల్లో ఎవరో ఒకరు అభ్యర్థులు కావచ్చునని తెలుగుదేశంలో మాత్రం పేర్లు బయటకు రాలేదు. బిసిలకు కేటాయించబడ్డ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి స్వంత మండలమైన మర్రిపాడులో ఇప్పటి వరకు కొమ్మి అనుచరుడిగా వున్న దేవరాల గంగాధర్ కాంగ్రెస్ అభ్యర్థిగాను, ఏపిలగుంటకు చెందిన గాలిబోయిన లక్ష్మినర్సయ్య తెలుగుదేశం తరపున రంగంలోకి దిగే అవకాశాలు పుష్కలంగా వున్నాయి. అయితే సమీకరణలు చివరి నిమిషంలో మారి అటుదిటు అయినా ఆశ్చర్యపోనక్కరలేదనే అభిప్రాయం వ్యక్తమవుతుంది. మాజీ ఎమ్మెల్యే విజయరామిరెడ్డి స్వంత మండలమైన దుత్తలూరు కూడా బిసిలకే రిజర్వు చేయటంలో ఆ మండలంలో ఎన్నికల బండి నడిపేందుకు అవసరమైన పాడియావు దూడల వేటలో వున్నాయి. ఈ నేపథ్యంలో తెలుగుదేశం జిల్లా ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర పేరు కూడా ప్రచారంలోకి వచ్చి వుంది. ఇక మండలాధ్యక్ష పదవులు చూస్తే వింజమూరు బిసిలకు కేటాయించగా మిగిలినవన్నీ ఎస్సీలకు రిజర్వు చేశారు. అయితే ఈ పదవులకు ఎంపిటీసి స్థానాల రిజర్వేషన్‌కి లింకు వుండటంతో నాయకులు తమ అదృష్టం పరీక్షించుకొనేందుకు చకోర పక్షుల్లా ఎదురు చూస్తున్నారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్

5వ పేజీ కొరవ

క్వార్టర్ బాటిల్ 10 నుంచి 15 రూపాయలు పెంచి అమ్మనారంభించారు. హైదరాబాద్ నుంచి వచ్చిన స్పెషల్ స్వాడ్ బ్రాందీషాపుల మీద కేసులు బ్రాసి పెనాల్టీ విధించడంతో వీరు మామూలు రేట్లకే విక్రయాలు మొదలెట్టారు. దీంతో బార్ల కలెక్షన్ బాగా పడిపోయింది. బార్ల యజమానులు ఎక్సైజ్ శాఖాధికారులను కలిసి పరిస్థితి విన్నవించడంతో వీరు బ్రాందీషాపులు, బార్ల యజమానులను పిలిపించి ఒకచోట కూర్చోబెట్టి మాట్లాడారు. ఎప్పటిలానే రేట్లు పెంచుకొని అమ్ముకోమని చెప్పి ఇద్దరి మధ్య సయోధ్య కుదిర్చారు. సయోధ్య చేసినందుకు తమ మామూళ్ల మొత్తాన్ని పెంచుకొన్నారు. ఎక్సైజ్ అందతో బ్రాండ్‌ను బట్టి బాటిల్‌కు 20 నుంచి 30రూపాయల వరకు రేట్లు పెంచేయడంతో మందు బాబులు లబోదిబో మంటున్నారు. ఎక్సైజ్ శాఖాధికారులపై ఎసిబి దృష్టి కేంద్రీకరిస్తే బాగుంటుంది.

రాబందులు

5వ పేజీ కొరవ

కూర్చున్నాడు. దీంతో గ్రామాల్లో పనిచేసే పంచాయతీ కార్యదర్శులు రైతులకు సమాధానం చెప్పుకోలేక సతమతమవుతున్నారు. అంతేకాకుండా రైతులకు పాసు పుస్తకాలిస్తే వారి నుంచి ఎంతో కొంత ముట్టడం షరామామూలు. ఆ పుణ్యం ఒక్క ఎమ్మార్వోకే దక్కి అన్ని కాగితాలూ రాసే తమను పక్కన పెట్టడం కార్యదర్శులకు కడుపు మండిస్తోంది. ఈ కారణంగానే గ్రీవెన్స్ డే నాడు కార్యదర్శులు, ప్రజలు, పత్రికా విలేకరుల సమక్షంలోనే సిగపట్లకు దిగినంత పని చేశారు. ఈ సంఘటన చూసి తమకు ఇదెక్కడి కష్టంరా బాబూ అంటూ రైతులు తలలు పట్టుకొన్నారు. సాగునీటి శాఖ విషయానికొస్తే మర్రిపాడు మండలంలోని సగం గ్రామాలు ఆత్మకూరు సబ్ డివిజన్‌లోనూ మిగిలినవి ఉదయగిరి లోనూ వున్నాయి. ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి చొరవ చూపి చెరువులు, కుంటల అభివృద్ధికి కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తున్నారు. కానీ ఆత్మకూరు సబ్ డివిజన్‌కు సంబంధించిన ఎఇ నర్శింహారావు మరో రెండు మూడు నెలల్లో పదవీ విరమణ చేయనుండగా ఆయన పరిధిలోని సాగునీటి వనరుల అభివృద్ధికి కనీసం ప్రతిపాదనలు కూడా తయారు చేయక పోవడం నిధుల మంజూరుకు అడ్డంకిగా మారిందని ఆయా గ్రామాల ఆయకట్టు రైతులు లబోదిబోమంటున్నారు. ఇప్పటికే మంజూరైన ఒకటి రెండు పెద్ద పనుల్లో రాలినంత డబ్బు సంపాదిస్తే చాలుననే ధోరణిలో మిగిలిన వాటి సంగతి మర్చిపోతున్నారని అంటున్నారు. రాజశేఖర్‌రెడ్డి రైతు రాజ్యంలో జరుగుతున్న పాలన అధికారుల వల్ల రాబందుల బాధలా మారిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈజీ కాపీయింగ్

5వ పేజీ కొరవ

నారంభించారు. పెద్ద పిల్లలను చేర్పిస్తే చిన్నవారికి ఫ్రీ అడ్మిషన్ ఇస్తామంటున్నారు. పిల్లల తల్లితండ్రులలో ఎవరైనా తాగుబోతులుంటే వారికి మద్యం పార్టీలు ఇస్తున్నారు. కొన్ని కాలేజీల్లో కీచకులు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారని ఒకరిపై మరొకరు ప్రచారం చేసుకొంటున్నారు. బుచ్చి కాలేజీల్లో పెద్దగా చదువు చెప్పక పోయినా ప్రచారార్భాటంతో పిల్లలను చేర్చుకొని ఆ తర్వాత రకరకాల ఫీజులతో విద్యార్థుల తల్లితండ్రులను పీక్కుతినడం రివాజుగా మారింది. బుచ్చిలోని కాలేజీల పట్ల విద్యార్థుల తల్లితండ్రులు అప్రమత్తంగా వుండడం మంచిది.



నెల్లూరు టౌన్‌హాల్‌లో జరిగిన మోచర్ల రామకృష్ణయ్య జయంతి సభలో వక్తలు ముదివర్తి కొండమాచార్యులు, డాక్టర్ రేపూరు అనంతపద్మనాభరావులను సన్మానిస్తున్న వింజమూరి రామనుబ్బారెడ్డి, వెంకటరమణయ్య, ధర్మారెడ్డి, వెంకురెడ్డి, మల్లికార్జునరావు

శ్రీనాథ, పోతనల బాంధవ్యం

ఎక్కడి సింహపురి, మరెక్కడి ఓరుగల్లు? సింహపురి శ్రీనాథుడికీ, ఓరుగల్లు పోతనకు బాంధవ్యం వుందా?

సింహపురి మనుమసిద్ధికి, ఓరుగల్లు గణపతి, ప్రతాపరుద్రులకు స్నేహం చారిత్రక సత్యం!

సింహపురి శ్రీనాథుడు దేశ సంచారి. ఎందుకు బాంధవ్యం వుండకూడదు? శ్రీనాథుడు కొండవీడు దగ్గుపల్లి తిప్పన్న కుమార్తెను వివాహం ఆడిన ప్పుడు, దూరాబారాలకు లెక్కేమిటి? అన్నది ప్రశ్న?

ఈ అంశాల్ని చారిత్రక ప్రమాణాలతో చూద్దాం!

పాకనాటి శ్రీనాథుడు క్రీ.శ.1435 ప్రాంతాల్లో విజయనగర ప్రౌఢదేవరాయల చేత కనకాభిషేక గౌరవాన్ని పొందిన తర్వాత రేచర్ల వంశోద్భవైన రాచకొండ ప్రభువు సర్వజ్ఞసింగమ భూపాలుణి సందర్శించాడు. ఇతని రాజ్యకాలం క్రీ.శ. 1430–1475. ఇతని తాతపేరు కూడా సింగమభూపాలుడే. అతనికి కూడా సర్వజ్ఞ బిరుదం వుంది. ఇతని తండ్రి దాచ భూపతి.

అతనికి అంటే సింగమనాయకుడికి అనపోతా, మదానాయకులనే ఇద్దరు కుమారులున్నారు. అనపోతా నాయకుడి కుమారుడే సర్వజ్ఞసింగ భూపాలుడు. శ్రీనాథుడు సందర్శించిన సింగభూపాలుడు సారస్వత ప్రియుడు – కవి కూడా!

శ్రీనాథుడు సభా ప్రవేశానికి ముందు వాగ్దేవిని ఇట్లా ప్రార్థిస్తాడు.

"నెటుల మెప్పించెదో నన్ను నింక మీద
రావుసింగమహీపాలు ధీవిశాలు
నిందు కొలువున నెలకొని యుండు
నీవు"

శ్రీనాథుడు సింగభూపాలుడ్ని మెప్పించి సత్కారాలు కూడా పొందుతాడు. అంటే క్రీ.శ. 1430–1475 ప్రాంతాల్లోగా శ్రీనాథుడు రాచకొండ రేచర్ల పద్మనాయక ప్రభువు సర్వజ్ఞసింగముడ్ని దర్శించి వుండాలి.

ఇకపోతే – బమ్మెర పోతన – స్వగ్రామం బమ్మెర – ఇది ఓరుగల్లుకు 34 కి.మీ. దూరంలోని 'పాలకుర్తి'కి సమీప గ్రామం! పోతన తాత ఎల్లన్న, తండ్రి కేసన, శైవ పండితుడు. సోదరుడు తిప్పన శివభక్తుడు. కుమారుడు మల్లన్న. పోతన మనుమలు కేసన, మల్లన్నలకు మాత్రం కవిత్వం అబ్బింది. వాళ్లు 'దాక్షాయణీ పరిణయం' అనే ప్రబంధాన్ని రాశారు. ఈ ప్రబంధాన్ని గురజాల చిన్న మల్లన మంత్రికి అంకితం యిచ్చారు.

పోతన కొంతకాలం ఓరుగల్లులో గణకుడుగా పనిచేశాడు. యవ్వనంలో 'భోగనీ దండకాన్ని' రాసి సర్వజ్ఞసింగ భూపాలుడికి అంకితం యిచ్చాడు.

అందులో సర్వజ్ఞుడ్ని గురించి ఇలా రాశాడు –

"కుమారాన్న పోతావనీనాథ సూనున్,
సర్వజ్ఞసింగ క్షమానాథు, రాయచౌహత్త
ముల్లున్, మహారాజ వేశ్యాభుజంగున్,
సర్వజ్ఞసింగ క్షమానాథు, పోచమాంబా
సూనున్,"

శతాబ్ది పరంగా శ్రీనాథ పోతనలు సమకాలీనులే అయినా శ్రీనాథుడు వయసున పెద్దవాడు.

శ్రీనాథుడు క్రీ.శ.1430 తర్వాత రాచకొండ ఆస్థానానికి వెళితే పోతన క్రీ.శ.1475లోగా సింగముడ్ని దర్శించి వుండాలి. సమకాలీన కవులు గానీ, స్థానిక చరిత్రలు గాని వీరిద్దరూ కలుసుకున్నట్లు కూడా చెప్పలేదు. చరిత్రపరంగా వీరిద్దరి

తిక్కన పీఠం
పాయసం సుబ్రహ్మణ్య మహర్షి

మధ్య ఎటువంటి సంబంధమూ, బాంధవ్యమూ లేదు. అలాంటప్పుడు ఈ బావమరుదుల సంబంధం ఎలా విస్తృతంగా ప్రచారమయింది?

శ్రీనాథుడు మామ గారికి ఇద్దరు కుమారులు. పోతన పెద్దవాడు. దుగ్గన చిన్నవాడు. శ్రీనాథుడితో బావమరుదులిద్దరూ విస్తృతంగా పర్యటించారు.

దుగ్గన స్వయానా కవి. నాసికేతోపాఖ్యానమనే ప్రసిద్ధ గ్రంథాన్ని రాశాడు.

శ్రీనాథుడి కుమార్తెకు కొండవీడు ఆత్రేయ గోత్రజుడైన వాడికిచ్చి వీరే వివాహం కూడా చేశారు.

దుగ్గన, అతని అన్న పోతన; శ్రీనాథుడికి శిష్యులు, మిత్రులు అయినారు. దగ్గుపల్లి, పోతన బావమరిది కాబట్టి తర్వాతి కాలంలో ఊహలు జోడించి బమ్మెర పోతనను ఇతని బావమరిదిని చేసిపారేశారు. ఆ ప్రచారానికి చాలా కథలు కూడా అల్లారు.

అలా శ్రీనాథ పోతన బావమరుదులయ్యారు తప్ప – చారిత్రకంగా బమ్మెర వారికి శ్రీనాథుల వారికి ఎలాంటి బాంధవ్యమూ లేదు. నమ్మాలి! తప్పదు!!

సినిమా

త్రిష ఫ్యాషన్ బిజీ

కథానాయిక త్రిష సినిమాల్లో బిజీ బిజీగా వున్నా మరోవైపు ఫ్యాషన్ షోలకు హాజరవుతుంది. హీరోయిన్ గాకమునుపు త్రిష ఫ్యాషన్ షోలకు హాజరయ్యేది. ర్యాంప్ మీద వయ్యారంగా నడుస్తూ ఆహూతుల కేరింతల్ని ఆస్వాదిస్తూ ఎంజాయ్ చేసిన త్రిష సినిమాల్లో అడుగు పెట్టాక అనూహ్యంగా బిజీ అయిపోయింది. దీంతో కొంతకాలం ఫ్యాషన్ షోలను మరచిపోయింది. ఇప్పుడు ఏ మాత్రం తీరిక దొరికినా ర్యాంప్‌పై దర్శన

ర్యాంప్‌పై వయ్యారాలు

మిస్తోంది. ఏమిటీ ఇదంతా అంటే; అలవాటైన వాటిని అంత తేలికగా మరచిపోలేమంటుంది.

లయ దృష్టంతా పెండ్లి పైనే!

సినిమా హీరోయిన్ అయి కొద్దోగొప్పో పేరు, డబ్బు సంపాదించాక ఇదేకాదు అసలైన జీవితం అని నిశ్చయించుకొన్న నటీమణుల్లో లయ చేరబోతోంది. ఇప్పుడా అప్పుడా అంటూ లయ పెండ్లి వార్తలపై తెలుగు సినిమా రంగంలో గుసగుసలు చాలా రోజులుగా వున్నాయి. సాయికిరణ్‌తో అని కొన్నాళ్లు; కాదు భూపతితో అని కొద్ది రోజులు పుకార్లు షికార్లు చేశాయి. కానీ ఎప్పటికప్పుడు ఆమె ఈ విషయాన్ని ఖండిస్తూ వచ్చేది.

కొరవ 11వ పేజీలో


రజనీ తాతయ్యాడు

సూపర్‌స్టార్ రజనీకాంత్ త్వరలో తాత కాబోతున్నారు. ధనుష్‌ను వివాహ మాడిన రజనీ ప్రథమ కుమార్తె త్వరలోనే ఓ బిడ్డకు జన్మనివ్వబోతుంది. ధనుష్ నటించిన 'పుదుపేట్టై' తెలుగులో 'ధూల్‌పేట'గా వచ్చింది. ఓ ఇంగ్లీషు సినిమాను నేటివిటీపరంగా మార్పులు చేసి తీశారు. ధనుష్, శ్రియ జంటగా మరో చిత్రం ప్రొడక్షన్స్‌లో వుంది. శ్రియ, రజనీకాంత్ కాంబినేషన్‌లోనూ 'శివాజీ' రూపొందుతోంది.

కేన్సర్ ఆస్పత్రిలో ఐస్, అభిషేక్

ఎప్పుడూ ఫ్లడ్‌లైట్ల వెలుగులో వుండే సినిమా తారలు కాస్త ఆటవిడుపుగా ప్రకృతి అందాలను వీక్షించనో, పబ్‌లకో, ఆటలతో కాలక్షేపం చేయడం పరిపాటి. వాటికి భిన్నంగా పేషంట్లతో కాలక్షేపం చేస్తూ వారి యోగక్షేమాలు తెలుసుకోవాలనుకోవడం చాలా అరుదుకాక పోయినా ఈ మధ్య సినీతారలు వీలు చిక్కినప్పుడల్లా అటువంటి పనేదో చేస్తూనే వున్నారు.

తొరవ 11వ పేజీలో



'సీతారాముడు'లో శివాజీ, అంకిత

ముగ్గురిపై కన్నేసిన సదా

చిన్నాచితకా నటులతో పాటు పెద్ద హీరోలతోనూ నటించిన సదా, నితిన్ నుంచి విక్రమ్ వరకు పెద్ద హీరోల చిత్రాల్లో నటించింది. ఇటీవలే బాలకృష్ణతో 'వీరభద్ర'లోనూ కనపడింది. హీరోయిన్ కాకపోయినా ఇంచుమించు అటువంటి తరహా పాత్ర కనుక చేశానంటుంది. బాలకృష్ణతో కలిసి నటించడం మర్చిపోలేని అనుభూతికి గురి చేసిందనీ, ఎన్నో విషయాలు ఆయన్నుంచి నేర్చుకున్నానని మురిసిపోతుంది. ఆయన జాతీయ విషయాలతో పాటు ఆధ్యాత్మిక విషయాలు ఎక్కువగా చర్చించేవాడని అంటోంది. ప్రస్తుతం ఆమె గురంతా చిరంజీవి, నాగార్జున, వెంకీల పైనే వుంది. ఆమె మాటల్లో చెప్పాలంటే... నాగార్జున లవ్లీగా వుంటాడనీ, వెంకటేష్ మాస్లీగా, చిరంజీవిలో తెలియని ప్రత్యేకత వుందని కితాబిచ్చేస్తుంది. మరి ముగ్గురూ సదాను కోరుకుంటారో లేదో చూడాలి మరి.

ఎవరు కోరుకొంటారో?

తీవ్ర మనోవేదనలో స్నేహ

ఎప్పుడూ నవ్వుతూ కనపడే హీరోయిన్ స్నేహ ఓ విషయంలో పరితాపానికి గురయింది. పురుషాధిక్యత సమాజంలో వున్న పోకడలకు కలత చెందింది. అందులోనూ సినిమా రంగంలో వుండే పురుషాధిక్యతకు గుర్రుమంటోంది. 'శ్రీరామదాసు' వరకు ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో నటించినా హీరో కంటే హీరోయిన్లకు సరైన విలువలేదనీ, వారి పారితోషికాలతో పోలిస్తే తమవి చాలా తక్కువని వాపోతుంది. అన్ని సినిమాల్లోనూ ఇదే పరిస్థితంటుంది. కథలో కథానాయిక లేకపోతే కథానాయకుడే లేడని అటువంటప్పుడు వారికే ఎక్కువ ప్రచారం జరుగుతోందంటోంది. తాను ఎన్నో చిత్రాల్లో గ్లామరస్ రోల్స్ వేసినా బాగా తృప్తినిచ్చిన చిత్రం, పెర్‌ఫార్మెన్స్‌కు ఎక్కువ అవకాశం వున్న చిత్రం 'పుదుపేట్టై' అని చెబుతోంది. ఆ సినిమాలో తెలుగులో ధూల్‌పేటగా విడుదలయ్యింది. ఈ చిత్రంలో స్నేహ వేశ్యగా నటించింది. నటనలోనూ, హావభావాలలోనూ ఈ చిత్రంలో కొత్త స్నేహను చూస్తారని చెబుతోంది.

సం'సారా' బంధం

గృహిణిగా అందులో పిల్ల తల్లిగా అస్సి పడులు చూసుకొంటుంటే చెప్పలేని ఆనందాన్నిస్తోందని ఒకప్పటి గ్లామర్ క్వీన్ సాక్షిశివానంద్ అంటోంది. ఇదంతా నిజ జీవితంలో కాదండోయ్... సినిమాలోనే. తెలుగు, హిందీ, తమిళ చిత్రాల్లో నటించిన అనుభవం వున్న సాక్షి కొత్తగా రమేష్ అరవింద్‌తో 'సౌందర్య' అనే కన్నడ చిత్రంలో నటిస్తోంది. అందులో ఆమె గృహిణి పాత్ర పోషిస్తుంది. కోల్గేట్ మోడల్ టీవీ క్రియ, సాక్షిశివానంద్ కూతురుగా నటిస్తోంది. నాకు చాలా సంతోషంగా వుంది. కూతురుకు తల్లిగా బాధ్యతలు నిర్వర్తించే పాత్రలో పెర్‌ఫార్మెన్స్‌కు ఎక్కువ అవకాశం వుందని నవ్వుతూ చెప్పింది.

సాక్షి శివానంద్ సూక్తి

హరికృష్ణ సరసన మళ్లీ సిమ్రాన్

హరికృష్ణ, సిమ్రాన్ జంటగా సీతయ్య చిత్రంలో నటించారు. ఈ చిత్రంలో ఇద్దరి మధ్య పెట్టిన ప్రేమ సన్నివేశాలు ప్రేక్షకులను బాగా అలరించాయి. రెండేళ్ల క్రితం పెళ్లయ్యి పాప పుట్టినా సిమ్రాన్ రూప లావణ్యాలు ఏ మాత్రం తగ్గలేదు. ఈ విషయాన్ని హరికృష్ణ కుమారులు గమనించారు. కళ్యాణ్‌రామ్, జానకిరాం తమ తండ్రి హీరోగా నిర్మించబోతున్న కొత్త చిత్రంలో సిమ్రాన్‌ను హీరోయిన్‌గా బుక్ చేశారు. అభిమన్యు సినిమాకు దర్శకత్వం వహించిన మల్లికార్జున్ ఈ చిత్రానికి దర్శకుడు.

గజని ఇక 'వెజ్'

గజనీ ఫేం హీరో సూర్య మాంసాహారిగా తమిళ చిత్ర పరిశ్రమంతా తెలుసు. ఒక్కపూట కూడా మాంసాహారం లేకుండా భోంచేయరాయన. అటువంటిది 'జిల్లెండ్రు ఇరుకాదల్' తమిళ చిత్రంలో నటించను రాజమండ్రికి వచ్చాడు. షూటింగ్ స్పాట్ దగ్గరలో మేకలు కోస్తున్నారంటే చూడను వెళ్లిన సూర్య మనస్సు అక్కడి బీభత్సకర దృశ్యాలు చూసి చలించిపోయింది. అప్పటి నుంచి తాను మాంసాహారం పూర్తిగా మానడంతో పాటు కుటుంబ సభ్యులను సైతం మాంసాహారం మాన్పించేట్లు చేశాడట. ఇన్నాళ్లు తాను మాంసాహారం తిని చాలా తప్పు చేశానని లెంపలేసుకొంటున్నాడు సూర్య.

బిపాషా నేను విడిపోలేదు

జాన్ అబ్రహాం, బిపాషాబసుల ప్రేమకథ గురించి తెలియనివారు సినీ పరిశ్రమలో ఎవరూ వుండరు. అయితే ఆ ఇద్దరు ప్రేమికులు ఈ మధ్య చిన్నచితక గొడవలతో విడిపోయా

తొరవ 11వ పేజీలో

కత్రినా 'కత్తి'లాంటిదే

లండన్ నుంచి ఇండియా వచ్చిన కత్రినా కైఫ్ 'బూమ్' చిత్రంతో తన అందాల్ని ఆరబోసింది. ఆ తర్వాత అర్థమైంది మనదేశంలో అంతగా అందాల్ని చూపకర్లేదని. ఆ తర్వాత 'మల్లీశ్వరి'లో ఒళ్లు దాచుకుని నటించింది. ఆ తర్వాత పెద్దగా అవకాశాలు రాకపోయినా పలు యాడ్ ఫిలింస్‌లో నటించింది. ఇప్పుడు అమ్మడు దృష్టి మలయాళంపై పడింది. అక్కడ తొలి చిత్రమే 'తారాదాస్ వెర్సస్ తారాదాస్' సూపర్‌హిట్ కావడానికి కత్రినా కైపెక్కించే కళ్లు, అందాలే కారణమని మలయాళ పరిశ్రమ భావిస్తోంది. వెంటనే మిగతా నిర్మాతలందరూ బారులు తీరినా ఆమె నుంచి సానుకూలస్పందన కరువవ్వడంతో మలయాళ దర్శక, నిర్మాతలు ఆశ్చర్యానికి గురయ్యారు. ప్రాంతీయ చిత్రాల్తోనే సరిపెట్టుకుంటే ముంబాయికి దూరం కావాల్సి వస్తుందనీ, ప్రియుడు సల్మాన్ ఖాన్‌కు దూరం అవుతానేమోనని నిమ్మకు నీరెత్తినట్లు వుంటుందని బాలీవుడ్ వర్గాల కథనం.

గోదావరి గలగలల్లో సోయగాల పరవళ్లు

మన జీవనదుల్లో చెప్పుకోదగింది గోదావరి. ఆ నదిని గురించి ఆలోచించుకుంటేనే ఎంతో ఆనందం, ఎన్నో భావాలు కలుగుతాయి. ముఖ్యంగా రాజమండ్రి నుంచి భద్రాచలం వెళ్లే ఈ నది; పాపికొండల చుట్టూ వుండే సజీవమైన వచ్చదనాన్ని, సంస్కృతిని, సాంప్రదాయాన్ని భావోద్వేగమైన బంధంతో చూపుతుంది.

రాజమండ్రి నుంచి భద్రాచలం వరకు గోదావరిలో ఒక పడవపై సాగే సొగసైన ప్రేమకథ ఈ చిత్రానిది. నదిలోని ప్రవాహ పవిత్రతను, పరవళ్లను, ఒక ప్రేమ జంటలో ప్రతిఫలింప చేయబడింది. కథ అందరినీ ఆకట్టుకుంటుంది. ఇందులోని ప్రేమానురాగాలు అందరినీ ఆకట్టుకుంటాయి. ప్రతి పాత్రలోను జీవం కనిపిస్తుంది. అన్ని సన్నివేశాల్లో, నటుల హావభావాల్లోనూ వాస్తవికత గోచరిస్తుంది. ప్రేక్షకులు చిరాకు పడకుండా చిత్రం పూర్తయ్యే వరకు కూర్చో పెట్టాలంటే కథలో ఆకర్షణీయమైన విషయం వుండాలి. చెప్పే తీరులో ఒప్పించేతత్వం వుండాలి. అవి రెండూ ఈ చిత్ర కథలోను, కథనంలోనూ ఇమిడి వున్నాయి. సంభాషణలు పాత్రలకు, సన్నివేశాలకు సూటిగా అతికిపోయేట్టు కుదిరాయి. ఆ సంభాషణల్లోని,

చిత్ర సమీక్ష
గ్రిద్దలూరుగోపాలరావు

సన్నివేశాల్లోని సహజత్వంతో అనలు నటులు కనిపించరు. వారు ధరించిన పాత్రలే కనిపిస్తాయి. చిత్రంలో చెప్పుకోతగ్గ మరో విషయం వేటూరి పాటల్లోని సాహిత్యం. పాటలకు రాధాకృష్ణన్ కూర్చిన సంగీతం. పాటలన్నీ మకరందంతో విందు చేస్తాయి. విజయసీకుమార్ ఫొటోగ్రఫీని గురించి చెప్పుకోక తప్పదు. గోదావరిలో రాజమండ్రి నుంచి భద్రాచలం వరకు సాగే వడవ ప్రయాణాన్ని ఎంతో ప్రశాంతంగా, హాయిని గొల్పే విధంగా ఫొటోగ్రఫీలో చూపించాడు. నదీ ప్రవాహపు సోయగాలు, వయ్యారాలు ప్రేక్షకుల గుండెలను పలుకరించేలా చిత్రీకరించాడు. పాపికొండల నడుమ పాపిటలా పరవళ్ల తొక్కుతూ పచ్చదనంతో పయనించే గోదావరిని హాయి గొలిపేలా తెరమీదికి తెచ్చాడు ఫొటోగ్రాఫర్.

సెక్స్, డ్యాన్స్‌లు, ఫైటింగ్‌లు, రక్తపాతం ఇలాంటి పడికట్టు అంశాల

తొరవ 11వ పేజీలో

నమిత జాక్‌పాట్

అందం, నటన కలగలిసిన నటి నమిత. కాని తెలుగులో సరైన సక్సెస్‌లు లేకపోవడంతో హీరోయిన్ల రేసులో వెనుకబడింది. తమిళంలో దేహ ప్రదర్శనతో ప్రేక్షకులను ఆకట్టుకొంటుండిన ఆమెకు హాలీవుడ్ చిత్రంలో నటించే అవకాశం వచ్చింది. ఈ సినిమా పేరు మయ. గతంలో పలు సస్పెన్స్ చిత్రాలు తీసిన ఎరిక్ మానింగ్ ఈ చిత్రానికి దర్శకుడు. మయ చిత్రంలో నమిత కీలకమైన పాత్ర పోషిస్తుంది. ఇటీవలే ఈ చిత్రంలో నటించే విషయమై ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసింది. హాలీవుడ్‌కు తామొక నటిని అందించామని తమిళ చిత్ర ప్రముఖులు సంబరపడి పోతున్నారు.

AUTOCOP XS with 3 YEARS WARRANTY
CAR ZONE
EXTRA FITTING SHOW ROOM
Opp: పెట్రోల్ బంకు, కరెంటు ఆఫీసు సెంటర్, దర్గామిట్ట, నెల్లూరు-4.
Ph: 5529991, 2309790, Cell: 94406 91303

వారఫలాలు

తేది 3-6-2006 నుంచి 9-6-2006 వరకు మీనంలో రాహువు; మేషంలో శుక్రుడు; వృషభంలో రవి; మిథునంలో బుధుడు; కర్కాటకంలో శని, కుజులు; కన్యలో కేతువు; తులలో గురువు; సింహ, కన్య, తుల రాశులలో చంద్రుడు సంచరిస్తారు.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1 పాదం)

ఆదాయం బాగుంటుంది. వాణిజ్య అవకాశాలు లభిస్తాయి. అగ్రిమెంట్లు, క్రయవిక్రయాలు ఆదాయాన్నిస్తాయి. కాకుంటే పనులు ఆలస్యమౌతూ ఒత్తిడి, కోపతాపాలు కల్గిస్తాయి. పనులు జరగడానికి బాగా క్రమపడాలి. సాంకేతిక పరమైన ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఇతరులపై ఆధారపడకుండా సొంత నిర్ణయాలు చేస్తారు. అధికారుల అనుకూలత ఉద్యోగులకు బాగుంటుంది.శుభకార్యాలలో పాల్గొంటారు. మిత్రులు, బంధువులతో మాట పారపాట్లు దొర్లకుండా జాగ్రత్త పడాలి. రాజకీయ వర్గాలు [illegible] ప్రయత్నాలు చేయాలి.

వృషభం

(కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశీర్ష 1,2 పాదాలు)

వృత్తి, వ్యాపారాలలో ద్వితీయార్థం ఆదాయం పెరుగుతుంది. కొత్త పరిచయాలు లాభిస్తాయి. వివాహ, ఉద్యోగ ప్రయత్నాలు ఆశాజనకంగా వుంటాయి. కొత్తగా ఆర్థికస్థితి మెరుగుపడే ప్రయత్నాలు చేస్తారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. పెండింగ్ సమస్యలు రాజీకి వస్తాయి. కుటుంబ సౌఖ్యముంటుంది. ప్రభుత్వ, అధికార వర్గాల సహకారం బాగుండి పలుకుబడి పెరుగుతుంది. అధికారుల మెప్పును వుద్యోగులు పొందుతారు. రావలసిన బాకీలకై ప్రయత్నాలు చేస్తే కొంత మేలు జరుగుతుంది.

మిథునం

(మృగశిర 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

ఆదాయం బాగుంటుంది. స్థిరాస్తుల వల్ల, పెట్టుబడుల మీద రాబడి పెరుగుతుంది. సహచరులతో, అధికార వర్గంతో విభేదాలు రాకుండా జాగ్రత్త పడాలి. అనుకున్న పనులు సవ్యంగా జరుగుతాయి. దైవ, శుభకార్యాలలో పాల్గొంటారు. ఉద్యోగులకు అదనపు బాధ్యతలు, సాంకేతిక రంగాల వారికి ఉద్యోగావకాశాలుంటాయి. పెండింగ్ వ్యవహారాలు పరిష్కారానికి వస్తాయి. వస్తువులు పోగొట్టుకొనే అవకాశముంది. ప్రభుత్వ పరంగా ఇబ్బందులుండి తొలగిపోతాయి. వివాహ, ఆర్థికాంశాలలో ముఖ్య నిర్ణయాలు తీసుకొంటారు.

కర్కాటకం

(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేషలు)

వ్యాపార రంగంలో వున్నవారికి ఆర్థికంగా ఒడిదుడుకులుంటాయి. ఆదాయం గతం కంటే స్వల్పంగా పెరుగుతుంది. బంధువులతో వివాదాలుంటాయి. అనుకున్న పనులు నెరవేరినా మొదట ఆటంకాలుంటాయి. పెండింగ్ సమస్యలు పరిష్కారానికి వస్తాయి అంగీకరించాలి. ఉద్యోగులకు అధికారుల వల్ల పేచీలుంటాయి. రావలసిన బాకీలు కొంతవరకు వసూలవుతాయి. ఉద్యోగ పరంగా ఇంటర్వ్యూ అవకాశాలుంటాయి. కొత్త కాంట్రాక్టులకు, వ్యాపార ప్రారంభాలకు సమయం కాదు. కొత్త వ్యక్తుల పరిచయాలుంటాయి. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

వృత్తి, వ్యాపారాలలో ఆదాయం బాగుంటుంది. షేర్లు, భూ విక్రయాలలో లాభాలు స్వల్పంగా వుంటాయి. వస్తు నష్టం జరుగుతుంది. ప్రయాణాల ఖర్చులు, వాహన రిపేర్లు వస్తాయి. అనుకున్న పనులు నిదానంగా సాగుతాయి. ఉదర కోశ రుగ్మతలుంటాయి జాగ్రత్త అవసరం. అధికారుల సహకారం వల్ల ఉద్యోగులకు అభివృద్ధి కనిపించదు. ఇతరుల నుంచి ఆశించిన సహాయాన్ని పొందలేక పోవచ్చు. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది. వివాహ, ఉద్యోగ ప్రయత్నాలు వాయిదా పడతాయి.

కన్య

(ఉత్తర 2,3,4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు)

కొన్ని కుటుంబ విషయాలలో కుటుంబ సభ్యుల అనుకూలత లభించక పోవచ్చు. ఆర్థికంగా బాగుంటుంది. వాణిజ్యంలో భాగస్వామ్య అవకాశాలు, ఏజన్సీలు, కాంట్రాక్టులు లభిస్తాయి. పిల్లల వివాహ, ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. అనుకున్న పనులు జరుగుతున్నా మానసిక అందోళన వుంటుంది. శుభకార్యాలలో పాల్గొనడం, ముఖ్యులను కలుసుకోవడం జరుగుతుంది. రావలసిన బాకీలు కొంత వరకు పొందడం, వివాదాలు సర్దుబాటు కావడం వుంటుంది. ఉద్యోగులు విధి నిర్వహణ సమర్థవంతంగా నిర్వర్తిస్తారు.

పంచాంగం

పంచాగం

8తేది నుంచి మృగశిర కార్తె ప్రారంభం.

ముహూర్తాలు

జ్యేష్ట మాసంలో గృహారంభ ముహూర్తాలుండవు. యజమానికి మంచిది కాదు. 3తేది శనివారం ఉదయం 8గంటలకు మిథునలగ్నాన వివాహ, కేశ ఖండనలు. 7తేది బుధవారం ఉదయం 7.04గంటలకు మిథున లగ్నాన ఉపనయన, వివాహ, అక్షరాభ్యాస, అన్నప్రాశనలు. 8తేది గురువారం రాత్రి 11.52 గంటలకు కుంభలగ్నాన వివాహ ముహూర్తాలున్నాయి.

జూన్ తిథులు

జ్యేష్ట మాస శుక్ల పక్ష

3 శని సప్తమి ప.2.30గం.ల వరకు
4 ఆది అష్టమి సా.4.26గం.ల వరకు
5 సోమ నవమి సా.6.27గం.ల వరకు
6 మంగళ దశమి రా.8.20గం.ల వరకు
7 బుధ ఏకాదశి రా.9.53గం.ల వరకు
8 గురు ద్వాదశి రా.11.02గం.ల వరకు
9 శుక్ర త్రయోదశి రా.11.42గం.ల వరకు

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఏ.,

తుల

(చిత్త 3,4పాదాలు, స్వాతి, విశాఖ1,2,3 పాదాలు)

కుటుంబ సభ్యుల వృద్ధి కోసం మంచి ప్రణాళికలు ఏర్పరుస్తారు. ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. ఆదాయం పెరుగుతుంది. పరపతికి, పనులు జరుపుకోవడానికి డబ్బు ఖర్చు పెడతారు. అధికార వర్గంతో జాగ్రత్తగా మెలగాలి. ప్రభుత్వ పరంగా పలుకుబడితో పైచేయిగా వుంటారు. శుభకార్యాలలో పాల్గొంటారు. ఉద్యోగ ప్రయత్నాలు, దూర ప్రయాణాలు ఫలిస్తాయి. ఆర్థిక వృద్ధికి అవకాశాలు వస్తాయి. వారాంతంలో ఆరోగ్యం లోపించి బాధిస్తుంది. ఉపయోగపడే శుభవార్తలు వింటారు. కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది.

వృశ్చికం

(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ట)

కుటుంబంలో మీ ప్రయత్నాలకు అనుకూలత వుండదు. వ్యాపార రంగంలో ఆదాయం తగ్గుతుంది. కుటుంబ, వాహన రిపేర్లు, అనారోగ్య ఖర్చులు పెరుగుతాయి. కొంత రుణం చేయవలసి రావచ్చు. ఆర్థిక అవకాశాలు చేజారుతాయి. ప్రతి పని ఎక్కువ ప్రయత్నంతో గాని జరగదు. ఉద్యోగ పరంగా బాధ్యతలు అదనంగా పైన బడతాయి. అనవసర తగాదాలలో చిక్కుకోవడం, బంధుమిత్ర వర్గంతో విభేదాలు చోటు చేసుకోవడం, వస్తు నష్టం కల్గుతుంది. శుభకార్య, ఉద్యోగ ప్రయత్నాలు వాయిదా పడతాయి.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

అనుకున్న పనులకు అధికారులు, సన్నిహితుల వల్ల ఆటంకాలుంటాయి. వస్తువులు, డబ్బు పోగొట్టుకోవడం, వాహన ప్రమాదాలు, గాయాలు తగలడం జరుగుతుంది. ఉద్యోగులకు పని ఒత్తిడి, ప్రభుత్వ పరంగా విమర్శలుంటాయి. శుభకార్యాలలో పాల్గొంటారు. దూర ప్రయాణాలుంటాయి. ఆర్థికంగా బాగుండి వృత్తి, వ్యాపారాలలో ఆదాయం పెరుగుతుంది. విద్యార్థులకు, నిరుద్యోగులకు కొంత ఆశాజనకంగా ప్రయత్నాలుంటాయి. ఒత్తిడి పడుతుంటారు. పెండింగ్ వ్యాజ్యాలు, ఇతరులతో విభేదాలు సర్దుబాటవుతాయి. రావలసిన బాకీలు నిలబడి పోతాయి.

మకరం

(ఉత్తరాషాఢ, 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1,2 పాదాలు)

ఈ రాశి వారికి ఆర్థికస్థితి సామాన్యంగా వుంటుంది. రాబడి ఆశించినంత వుండదు. వ్యాపార రంగంలో ఆటంకాలు, ఇబ్బందులుంటాయి. అనుకున్న పనులు సరిగా జరగవు. వాహనాలు పడిపేటప్పుడు జాగ్రత్త అవసరం. స్థిరాస్తులు, షేర్లు నష్టపోతాయి. కుటుంబ అనారోగ్య సమస్యలు బాధిస్తాయి. అధికార వర్గం ఒత్తిడులు, విమర్శలు ఉద్యోగులకు తప్పవు. బంధు అనారోగ్య వార్తలు వింటారు. అనుకోని ప్రయాణాలుంటాయి. అనవసర వివాదాలలో తలదూర్చి పరిస్థితులుంటాయి జాగ్రత్త అవసరం. ఉద్యోగార్థులకు ఆశాజనకంగా వుంటుంది. శుభకార్యాలలో పాల్గొంటారు.

కుంభం

(ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు)

ఆర్థిక వ్యవహారాలలో గాని, సాంఘిక నిర్ణయాలలో గానీ ఆచితూచి వ్యవహరించాలి. వారం మధ్యలో ఆరోగ్యం సరిగా వుండదు. పనులకు ఆటంకాలు ఎక్కువగా వుంటాయి. ఉద్యోగ వర్గాలకు అదనపు బాధ్యతలు, ప్రభుత్వ పరంగా ఒత్తిడులు ఎక్కువగా వుంటాయి. సహచరులతో గాని, అల్పులతో గాని తగాదాలుంటాయి. వృత్తి, వ్యాపార పరంగా కొద్దిపాటి లాభాలుంటాయి. శుభకార్యాలలో పాల్గొంటారు. కుటుంబంలో కొద్ది విభేదాలు వచ్చినా సర్దుబాటు చేసుకొంటారు. దూర ప్రయాణాలు, ఆస్తుల క్రయవిక్రయాలు ఖరారవుతాయి. బాకీలు రాబట్టుకొంటారు.

మీనం

(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

వృత్తి, వ్యాపార, ఉద్యోగ రంగాలలో వున్న వారికి ఆదాయం బాగుంటుంది. శుభకార్యాలలో పాల్గొంటారు. ప్రభుత్వ పరంగా ఉద్యోగులకు సహకారం బాగుండి, స్థానమార్పులు వంటివి వుంటాయి. బంధుమిత్రులను కలుసుకొంటారు. కొద్దిపాటి అనారోగ్య బాధలుంటాయి. రుణానికి, ఉద్యోగానికి ప్రయత్నాలు అనుకూలిస్తాయి. రావలసిన బాకీలు కొంతవరకు అందుతాయి. ఆర్థిక ప్రయత్నాలు ప్రారంభిస్తారు. కోర్టు పరమైన అంశాలలో అనుకూలత వుంటుంది. కుటుంబ సహకారం బాగుంటుంది. అనుకున్న పనులు నిదానంగా సాగుతాయి.

జనవాణి

3వ పేజీ కొరవ

నెల్లూరీయుడని, తిక్కవరపు రామిరెడ్డి కుమారుడని, డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి బావమరిది అనే విషయం నేటి యువతరానికి తెలిసి వుండక పోవచ్చు. ఈ అహంభావ కవి వ్యక్తిగా అహంభావ రహితుడు. దశాబ్దం క్రిందట గోపాలరెడ్డి ఆదేశం మేరకు నేను బెంగుళూరు వెళ్లి పఠాభిని దర్శించాను. ఎంతో ఆప్యాయంగా మాట్లాడి ఆదరించారు. ఆయన తీసిన 'సంస్కార' చిత్రం మన సమాజంలో వెనుకటి విలువలకు, మారుతున్న విలువలకు మధ్య జరిగే సంఘర్షణను చక్కగా వ్యక్తీకరించింది. దీన్ని తెలుగులోకి డబ్ కూడా చేశారు.

చెన్నై *దా॥సివి రామచంద్రరావు*

జిల్లా పశు సంరక్షణ సమితి ఏది?

ఇటీవల మరణించినట్లు 'జమీన్ రైతు'లో చదివిన వెలగపూడి సుందర రామదత్తు ఎంతో కృషి చేసి జిల్లా యూనిట్ పెట్స్ సొసైటీలో పలువురిని జీవిత సభ్యులుగా చేర్పించారు. ఈ సొసైటీకి జిల్లా వున్నతాధికారులు పాలకవర్గ సభ్యులుగా వుండేవారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఈ సొసైటీకి సభ్యులున్నారు. ఈ సొసైటీకి పునరుజ్జీవనం కల్పించి జిల్లాలో పశు సంరక్షణ కార్యక్రమాలు మళ్లీ మొదలెడితే బాగుంటుంది.

హైదరాబాద్ *ప్రొ॥నాగరాజారావు*

పెద్దలకిదేం బుద్ధి?

కొందరు మంత్రులు తమ సిబ్బంది చేత పాదసేవ చేయించుకోవడం అనాగరికం. తాము అధికారంలో వున్నామని, తమ పాదరక్షల లేసులతో పాటు వాటిని తొడిగింప చేసుకోవడం అమానుషం. నీచం. అధికారం అశాశ్వతం. మానవ విలువలు శాశ్వతం. ఈ విషయమై మానవ హక్కుల సంఘం స్పందించాలి. చెడుకు స్వస్తి చెప్పించాలి.

కావలి *కె.సుజాత*

సంజీవరెడ్డి గొప్ప వ్యక్తి

దివంగత ఆనం సంజీవరెడ్డికి కాంగ్రెస్ పార్టీ వారు సంతాపసభ జరుపక పోవడం శోచనీయం. ఆయన రక్తంలో కాంగ్రెస్ జీర్ణించుకొని పోయి వుంది. యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి నుంచి అంచెలంచెలుగా ఎదిగారాయన. తాను కోపుడిన వ్యక్తిని ఆ తర్వాత ఎంతగానో ఆదరించేవారు. అధికారులకు గౌరవమిచ్చే వారు. చేసిన తప్పును సరిదిద్దుకొని డిసిసి వెంటనే ఆయన సంతాపసభ జరపాలి.

నెల్లూరు *టివి నారాయణ*

50 ఏళ్ల క్రితం

3వ పేజీ కొరవ

***

సలాం సాహెబ్‌గారు పోటీ లేకుండా ఎన్నికైనందుకు వారిని అభినందిస్తూ, తన వార్డును బాగు చేయడంలో పి.వి.సుబ్బారెడ్డి గారికి పోటీ పడమని, అప్పుడప్పుడూ తన వార్డు దర్శించమని కోరుతున్నాము.

***

పోటీ లేకుండా ఎన్నికైన 16 మందిలో 9మంది పాత కౌన్సిలర్లు వున్నారు.

***

అనంతరామయ్య 7,28 – రెండు వార్డులలోను, కెఎల్ నారాయణరావు, 18, 21 – రెండు వార్డులలో పోటీ చేస్తున్నారు.

***

హస్తము, కోడిపుంజు, గుర్రపు రౌతు – ఈ మూడు కాంగ్రెసు వాదుల ఎన్నికల గుర్తులు.

పౌరసమితి అభ్యర్థుల గుర్తు పడవ.

***

తన మత్సర హృదయాన్ని చాటుకోవడం దప్ప, ఏసిపై తుమ్మల వెంకట్రామిరెడ్డి పోటీ నిరుపయోగం.

***

హైకోర్టు రిట్

బిరుదవోలు రాజారాం, కోట వెంకటరంగం గారలు హైకోర్టులో వేసిన రిట్ 28తేది అడ్మిట్ జేసుకోబడిందనీ, జూన్ 5తేదీకి విచారణకు వాయిదా వేయబడి వున్నదని తెలుస్తున్నది. అందువల్ల ఎన్నికలు ఆగిపోయే ప్రశ్నలేదు.

– మా.వి.

నెల్లూరు ముచ్చట్లు

క్షయాస్పత్రిలో రేబాల రెడ్డి వార్డు శంకుస్థాపన

క్షయాస్మృతిలో రేబాల లక్ష్మీనరసారెడ్డి గారు 20వేలతో కట్టిస్తానన్న వార్డు శంకుస్థాపన మహోత్సవం మే 31తేది షష్ఠి గురువారం పెళ్లి ముహూర్తాల సమయంలో నిరాడంబరంగా అధికార దర్పర హితంగా లత్సారెడ్డి, డాక్టర్ సి.వైశాఖం గారి సమక్షంలో భగవదాశీర్వాద పూర్వకంగా జరిగింది.

డాక్టర్ రాజగోపాలన్ పోతున్నాడని కంటతడి పెట్టేం గాని, అదేమి సుకృతమో వారికి తీసిపోని డాక్టర్ సి.వైశాఖం గారు మనకు లభించడం అదృష్టం. ఈ మధ్య వైశాఖం గారిచే ఒకరికి శ్వాసకోశ శస్త్ర చికిత్స యిక్కడ విజయవంతం గావడం ప్రశంసనీయం. ఆస్మృతి అభ్యుదయం పట్ల వీరు చూపుతున్న శ్రద్ధకు కృతజ్ఞులం.

జిల్లా డాక్టర్ ట్రాన్స్ఫరా?

మన జిల్లా డాక్టర్ హేమచంద్ర గారు బదలీ అవుతారనే ధ్వని పదమటి గాలి చేత తీక్షణంగా, మలయమారుతం ద్వారా చల్లగా వినవస్తున్నది. ఎవరిని గాని మూడు సంవత్సరాల తర్వాత ఒకచోట వుంచక పోవడం స్వభావమే కదా.

రాబోయే డాక్టర్ రాజమన్నార్ గారని వారు శస్త్ర చికిత్సా నిపుణులని వింటున్నాము.

ఇరువురకు మా రెండు చేతులా నమస్కరిస్తున్నాము.

– విమర్శకుడు

కాషాయం

4వ పేజీ కొరవ

పార్టీ దళిత మోర్చా నాయకుడు బాల చెన్నయ్య కాంగ్రెస్‌లో, వేదాయపాళెం ప్రాంతంలోని బిజెపి నాయకుడు మురహరి తెలుగుదేశం పార్టీలో చేరిపోయారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు సురేష్‌రెడ్డి వ్యవహారశైలి వల్ల నేతలంతా పార్టీ కార్యక్రమాలకు దూరంగా వుంటున్నట్లు తెలిసింది. ఈ వ్యవహారమై రాష్ట్ర కమిటీకి ఫిర్యాదు కూడా చేశారట. కార్పొరేషన్ ఎన్నికల్లో సురేష్‌రెడ్డి తీసుకొన్న నిర్ణయాల మూలంగా నష్టం జరిగిందని, స్థానిక ఎన్నికలను పురస్కరించుకొని పార్టీ నాయకత్వాన్ని మార్చకుంటే పార్టీ ఇంకా దెబ్బతిని పోతుందనేది పార్టీలో ప్రస్తుతమున్న నేతల మనోవేదన. నగర పార్టీ అధ్యక్షుడు, కార్పొరేటర్ కప్పిర శ్రీనివాసులు తన డివిజన్ సమస్యలను పరిష్కరించుకోలేక తొలుత చొక్కా, ఆ తర్వాత బనియన్ కూడా విప్పి అర్ధనగ్న ప్రదర్శనల వరకు పరిమితమయ్యారనవచ్చు. వెంకయ్య నాయుడు భయంతో రాష్ట్ర కమిటీ నెల్లూరు పార్టీ వ్యవహారాల్లో వేలు పెట్టను వెనుకంజ వేస్తుంది. జిల్లా వ్యాప్తంగా కేడర్ వుండి కూడా బిజెపి పరిస్థితి అగమ్య గోచరంగా తయారవ్వడం ఆ పార్టీ క్రియాశీలక కార్యకర్తలను బాధ పెడుతుంది.

అవినీతి కార్ఖానాగా కార్పొరేషన్

నెల్లూరు కార్పొరేషన్ అవినీతి కార్ఖానాగా మారిపోయింది. ఏ విభాగంలో డబ్బులు జమ అవుతున్నాయో; ఏ విభాగంలో వినియోగమవుతున్నాయో అర్థం కాని పరిస్థితి నెలకొని వుంది. పారిశుధ్య పనులకు నియమితులైన సిబ్బంది జీతాల పేరిట గత మూడేళ్లుగా కోటి రూపాయల మేర స్వాహా చేసేశారు. 2003లో అనూరాధ మునిసిపల్ ఛేర్మన్‌గా వున్నప్పుడు ఏడు డివిజన్లలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టేందుకు 150 కార్మికులను నియమించుకొనేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ కార్మికులను నగర తూర్పు ప్రాంతంలోని పంట కాలువల్లో పూడిక తీయించేందుకు వినియోగించారు. కొన్నాళ్లకు వీరిలో 94 మందిని నగరంలోని వివిధ డివిజన్లలో పారిశుధ్య సిబ్బందిగా నియమించారు. మిగిలిన 56 మందిని ఇళ్లకు పంపేశారు. కాని ఈ 56 మంది జీతాలను మాత్రం గత మూడేళ్లుగా అధికారులు డ్రా చేసుకొని తినేస్తున్నారు. నెలకు 2.11 లక్షల వంతున గత మూడేళ్లుగా కోటి రూపాయల మేర ఈ పద్దులో స్వాహా చేశారంటే కార్పొరేషన్ అధికారులు ఎంతటి అవినీతిమయ్యలో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇన్‌ఛార్జి కమిషనర్ పాలన, ఆయనకు అధికారులు సహకరించకపోవడం, అన్ని విభాగాల పట్ల అవగాహన లేకపోవడంతో స్వాహాను కనిపెట్టడంలో ఇమాముద్దీన్ విఫలమయ్యారనవచ్చు. మేనేజర్, షరాబు కూడా లేకపోవడంతో కార్పొరేషన్ కార్యాలయంలో జరిగే కార్యకలాపాలకు జవాబుదారీతనం లేకుండా పోయింది. నెల్లూరు ప్రజల సొత్తును ఆదేముడే కాపాడాలి.

అవి'నీతి' పరులట

4వ పేజీ కొరవ

రూపాయలివ్వాలి. కంప్యూటర్ అడిగినట్లు కరెక్ట్ సమాధానాలు చెప్పను నురో 200 రూపాయలు చెల్లించాలి. మోటారు సైకిల్ నుంచి భారీ వాహనం రిజిస్ట్రేషన్‌కు స్థాయిని బట్టి ఐదారు వేల రూపాయలు చెల్లించక తప్పదు. మోటారు వాహనాల ఫిట్‌నెస్ సర్టిఫికేటు కోసం నిబంధనల్లో వుండే మొత్తానికి ఐదింతలు వసూలు చేస్తారు. రాష్ట్రంలో తిరిగే లారీకి ప్రక్క రాష్ట్రాల్లో తిరిగేందుకు పర్మిట్ ఇవ్వను 1500 రూపాయలు లంచంగా తీసుకొంటారు. మొత్తం మీద ప్రతినిత్యం ఎంత లంచాలు సంపాదిస్తారో ఏమో గాని సిబ్బంది తమ వాటా పోను నెలసరి నెల్లూరు జిల్లా నుంచి మూడు లక్షల రూపాయలు రాష్ట్ర రవాణాశాఖాధికారులకు లంచంగా పంపుతారట. కార్యాలయంలో నిఘా కెమెరాలు ఏడాది క్రితం చెడిపోయాయి. వీటిని రిపేరు చేయించే నాథుడే లేడు. ఎసిబి దాడులు తమను ఏమీ చేయలేవని వారు పట్టుకొన్న రమణ్‌నాయక్ తిరిగి తడ చెక్‌పోస్టులో డ్యూటీ చేస్తున్న విషయాన్ని గుర్తుకు తెస్తున్నారు. నెల్లూరు ఆర్టీఏ కార్యాలయం, తడ చెక్‌పోస్టుల దగ్గర ప్రతినెలా మామూళ్ల రూపేణా రవాణాశాఖ 30 లక్షలు సంపాదిస్తుంటే – చూస్తూ ఊరుకొంటున్న ప్రభుత్వాన్ని ఏమనాలో అర్థం కావడం లేదు.



నెల్లూరులోని పరమేశ్వరి, మహేశ్వరి కళ్యాణ మండపం పంచమ వార్షికోత్సవం సందర్భంగా మహా రుద్రయాగాన్ని ఘనంగా నిర్వహించారు.

ఎవరికి ఎవరో?

4వ పేజీ కొరవ

ప్రజలే స్వచ్ఛందంగా ఇ-సేవా కేంద్రాలకు పన్నులు కట్టను వెళ్తే కార్పొరేషన్ నుంచి డేటా రాలేదని పన్నులు కట్టించుకోక తిరిగి పంపేస్తున్నారు. కార్పొరేషన్ ఆర్థిక పరిస్థితి సరిగా వుండి పన్నులు కట్టించుకోలేదంటే పూరకుండి పోవచ్చు. ఉద్యోగులకు జీతాలు చెల్లించలేని పరిస్థితి; చిన్నచితకా పనులు కూడా చేయించలేని దుస్థితిలో వుండి కూడా పన్నులు వసూలుకు డిమాండ్ నోటీసులు ఇవ్వలేదంటే పరిపాలన ఎంత సజావుగా సాగుతుందో అర్థం చేసుకోవచ్చు. కార్పొరేషన్ కార్యాలయంలో ప్రజలకు ఏవైనా అవసరమై 2331226, 2322955 నెంబర్లకు ఫోన్ చేస్తే ఎత్తుకొనేవారు లేరు. కొత్త పాలకవర్గం కూడా పాత పద్ధతులను అనుసరించడం వల్ల కార్పొరేషన్‌లో పాలన అనేదే కన్పడకుండా పోయింది. డైనమిక్ ఐఎఎస్ అధికారి ఎవరైనా నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్‌గా వస్తే తప్ప నగర పాలన అనవాళ్లు ఇక్కడ కనపడేట్లు లేవు.

గ్రేటర్ నెల్లూరు

4వ పేజీ కొరవ

కరస్పాండెంట్లు ఆందోళన చేశాక కలెక్టర్ స్వయంగా డిఇఓ కార్యాలయం వెళ్లి ఎసిని నిలదీస్తే పొరపాటు జరిగిందని తప్పించుకోజూశారు. చదువుల మంత్రి రాజ్యలక్ష్మమ్మ ఈ వ్యవహారమై స్పందించి డైట్ ప్రిన్సిపాల్ ఆంజనేయులును విచారణ అధికారిగా నియమించారు. చంద్రశేఖర్ చేసిన అవినీతి టన్నుల కొద్దీ వుండడంతో ప్రభుత్వం సస్పెన్షన్ వేటు విధించక తప్పలేదు. డిఇఓ కార్యాలయాన్ని అవినీతి అడ్డాగా మార్చిన మిగతా అధికారులపై చర్యలకు ప్రభుత్వముపక్రమిస్తే జిల్లాలో విద్యా వ్యవస్థ గాడిన పడుతుంది.

నాన్‌వెజ్‌లో బీఫ్

4వ పేజీ కొరవ

ఊరు మార్కెట్‌లకు ప్రతినిత్యం వెయ్యి కిలోల గొడ్డు మాంసాన్ని రవాణా చేస్తున్నారు. పనిలో పనిగా నెల్లూరు రెస్టారెంట్లకు కొంతమేర సరఫరా చేస్తున్నారు. జాకీర్‌హుస్సేన్ నగర్, కపాడిపాళెంలలో గొడ్డు మాంసం విక్రయిస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో పొట్టేలు మాంసం 180 రూపాయలకు అమ్ముతుండగా, గొడ్డు మాంసం 25 రూపాయలకు దొరుకుతుంది. బాగా వండేస్తే తేడా తెలియదని రెస్టారెంట్ల యజమానులు ఈ మాంసాన్ని వాడేస్తున్నారు. రోగాలొచ్చిన పశువులను కోస్తుండడం వల్ల వీటిని తిన్న ప్రజలు కొత్త రకాల జబ్బులు తెచ్చుకొంటున్నారు. కార్పొరేషన్‌లోని శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ప్లాస్టిక్ కవర్ల అమ్మకంపై వారం పది రోజులు హంగామా చేసి 20 లక్షలు లంచం పుచ్చుకొని గమ్మునై పోయారు. ప్రజలు అపరిచితుడు సినిమాలో 'మాదిరి' వీరందరినీ ఒకచోట కట్టేసి గొడ్డు మాంసం తినిపిస్తే గాని ప్రజల బాధ వీరికి పట్టదు.

విముక్తి ఎప్పుడు

4వ పేజీ కొరవ

నుంచి రమేష్‌రెడ్డి నగర్ వరకు సాగిన ఆక్రమణలను చూసింది. ఈ కమిటీకి నెల్లూరు ఎమ్మెల్యే వివేకానందరెడ్డి ఛేర్మన్. రెవెన్యూ శాఖను ఈ ఆస్తులకు సంబంధించిన రికార్డు అడిగిన ఆయన ఏ చర్యలు తీసుకొంటారో వేచి చూద్దాం.

ఎక్సైజ్ రూల్స్

5వ పేజీ కొరవ

అల్లూరు, బోగోలుల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన మిట్టదొడ్ల ఇందిరావతి, ఎల్లసిరి ప్రభావతి, కొండూరు చెంగయ్య మండలాధ్యక్షులయ్యారు. దగదర్తిలో మాత్రం తెలుగుదేశం పార్టీకి చెందిన వసంతమ్మ ఎన్నికయ్యారు. 2001లో జరిగిన ఎన్నికల్లో అల్లూరులో చలంచర్ల సుబ్బయ్య, ఖుచ్చిలో ఏటూరి శివరామకృష్ణారెడ్డి, దగదర్తిలో గోగుల వెంకయ్య ఎన్నికయ్యారు. వీరంతా కాంగ్రెస్ పార్టీకి చెందినవారే. బోగోలులో మాత్రం తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రళయ కావేరి బుజ్జమ్మ ఎన్నికయ్యారు. 1995 నుంచి జరిగిన జడ్పీటీసి ఎన్నికల్లో తెలుగుదేశం, కాంగ్రెస్ చెరి సగం ఫలితాలు సాధిస్తూ వచ్చాయి. వచ్చే ఎన్నికల్లో అల్లూరు నియోజక వర్గం అదృశ్యం కానుండడంతో ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి అల్లూరు, బోగోలు వ్యవహారాలను మాత్రమే పట్టించుకొంటున్నారు. దీంతో తెలుగుదేశం పార్టీ నాయకులు బుచ్చి, దగదర్తి మండలాల్లో స్పీడ్ అయ్యారు. జడ్పీటీసి, ఎమ్పీటీసిల రిజర్వేషన్ల ఖరారు తర్వాత నియోజక వర్గంలో రాజకీయాలు ముదిరి పాకానపడే సూచనలున్నాయి.



నెల్లూరులోని కస్తూరిదేవి స్కూల్ ఎదురుగా ఇన్‌యాంగ్, అనికియోట్ప్ ప్రారంభోత్సవ సందర్భంగా సిటీ కేబుల్ ఇడి బివిసుబ్బారావు, ఎడయూరప్పు, రాధాకృష్ణయ్య రాములతో సంస్థ యజమానులు శివరంజన్‌రెడ్డి సుందర

గజిని

9వ పేజీ కొరవ

రంటూ వార్తలొచ్చాయి. వాటిని జాస్ అబ్రహాం ఖండిస్తున్నాడు. "మమ్మల్ని ఎవరూ విడదీయలేరు. బిపాషా నేను ఎప్పుడూ కలిసే వుంటాం" అంటూ నిర్భయంగా చెబుతున్నాడు. విషయమేమంటే మణిరత్నం దర్శకత్వంలో రూపొందుతున్న 'గురు'లో నటించే అవకాశాన్ని జాస్ వదులుకున్నాడు. ప్రస్తుతం నేనున్న స్థితిలో హీరోగా అయితే పర్వాలేదు గానీ రెండో వాడిగా అంటేనే కొంచెం కష్టమని చెప్పాడు. ఈ చిత్రం వదులుకోమని బిపాషా చెప్పిందని పరిశ్రమ వర్గాల ఉవాచ.

త్రిష

9వ పేజీ కొరవ

తల్లితండ్రులు కాలిఫోర్నియాలో పనిచేసే డాక్టర్ సంబంధం తేవడంతో లయ ఓకే అంది. జూన్ 14తేది హైదరాబాద్‌లో పెళ్లి జరగబోతూంది. ప్రస్తుతం ఆమె కెరీర్ బాగానే వుంది. మూడుసార్లు నందులు దక్కించుకున్న లయ తాజాగా శివాజీతో 'టాటా బిర్లా లైలా'లో నటిస్తోంది. మరోవైపు మోహన్‌లాల్ నటిస్తున్న 'మహాసముద్రం' అనే మలయాళ చిత్రంతో బిజీగానే వుంది. పెళ్లయ్యాక నటించనని లయ తేల్చి చెప్పింది.

రజనీ

9వ పేజీ కొరవ

తాజాగా ఐశ్వర్యరాయ్, అభిషేక్‌బచ్చన్ లిద్దరూ చెన్నైలో ఓ కేన్సర్ ఆస్పత్రికి వెళ్లారు. 'గురు' సినిమా షూటింగ్ నిమిత్తం వారిద్దరూ చెన్నైలో వుండగా అడయార్‌లోని కేన్సర్ ఆస్పత్రికి షూటింగ్ వున్నన్ని రోజుల్లో తప్పనిసరిగా వెళ్లేవారు. పేషంట్లను పలుకరించి సపర్యలు చేసేవారు. ప్రముఖ సంగీత విద్వాంసుడు మహేష్ జ్ఞాపకార్థం కట్టిన బ్లాక్‌కు దర్శకుడు మణిరత్నం ట్రస్టీ. ప్రముఖులు ఇచ్చిన సాయంతో కేన్సర్ పేషెంట్స్‌కు మహేష్ ఫౌండేషన్ ద్వారా మందులు లభిస్తాయి. ఐశ్వర్యరాయ్, అభిషేక్ కేన్సర్ ఆస్పత్రిలో పిల్లల వార్డుకు కూడా ప్రారంభోత్సవం చేశారు. ఇటీవల అజయ్‌దేవగన్, కాజోల్‌లు 'కౌన్‌బనేగా కరోడ్‌పతి' ద్వారా గెలుచుకున్న కోటి రూపాయలను ఈ సంస్థకే ఇచ్చి తమలోని మానవత్వాన్ని లోకానికి చాటి చెప్పారు.

చిత్రసమీక్ష

9వ పేజీ కొరవ

వ్యామోహంలో ఇరుక్కుపోయిన ప్రేక్షకులకు ప్రకృతి సౌందర్యాలను, పల్లెటూరి వాతావరణాన్ని, ప్రశాంతతను గోదావరి చిత్రంతో దర్శకుడు శేఖర్ కమ్ముల రుచి చూపాడు. ఎక్కడా కృతిమత్వం లేకుండా సహజత్వం ప్రతిబింబింప జేశాడు.

ఈ చిత్రం చూసిన తర్వాత నలభై సంవత్సరాల క్రితం బాపు రూపొందించిన అందాల రాముడు చిత్రం జ్ఞప్తికొస్తుంది.

కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకుడు శేఖర్ కమ్ముల వ్రాశాడు. జివిజి రాజు ఈ చిత్రాన్ని నిర్మించాడు. ప్రేక్షకులను ఆనంద పరిచే ప్రకృతి పచ్చదనంతో, వినోదంగా చిత్రం నిర్మించిన రాజు అభినందనీయుడు.

ప్రాముఖ్యత వున్న పాత్రల్లో హీరో శ్రీరామ్‌గా సుమంత్ సర్వజన ఆమోదంగా నటించాడు. హీరోయిన్ సీతామహలక్ష్మిగా కమలినీ ముఖర్జీ అందరినీ మెప్పించే విధంగా నటించింది. కెప్టెన్ చింతామణి పాత్రలో తనికెళ్ల భరణి ఆకట్టుకున్నాడు.

క్లుప్తంగా కథ ఏమిటంటే హీరో శ్రీరామ్(సుమంత్) తన మరదలు పిల్లను ప్రేమిస్తాడు. ఆమె అతన్ని ప్రేమించదు. ఆమె పెళ్లి మరొకరితో కుదురుతుంది. భద్రాచలంలో జరగాలి. పెళ్లి బృందం రాజమండ్రి నుంచి భద్రాచలంకు పడవలో గోదావరి మీద ప్రయాణం సాగిస్తుంది. మరదలు పెళ్లికి అదే పడవలో శ్రీరామ్ బయలుదేరుతాడు. పెళ్లిచూపుల దాకా వచ్చి సీతామహలక్ష్మి (కమలినీ ముఖర్జీ) పెళ్లి ఆగిపోతుంది. ఆమె పెళ్లి భద్రాచలంలో జరగవలసింది. అది ఆగిపోవటంతో పెళ్లి జరగవలసిన భద్రాచలానికి వెళ్లి మనశ్శాంతిని పొందాలనుకుంటుంది సీతామహలక్ష్మి. శ్రీరామ్ ప్రయాణిస్తున్న పడవలోనే ఎక్కుతుంది. అక్కడ ఆమెకు శ్రీరామ్‌తో పరిచయమవుతుంది. అతన్ని ప్రేమిస్తుంది. కొన్ని నాటకీయ పరిణామాల తర్వాత వారిద్దరి పెళ్లి జరుగుతుంది.

చిత్రం చూస్తున్నంత సేపూ ఇంకా చూడాలనిపిస్తుంది. గోదావరి మీద హాయిగా ప్రయాణం చేస్తున్నట్టనిపిస్తుంది.


రాజశేఖరుని రుణం కావలీయులు తీర్చుకోలేరు!



రాష్ట్ర ప్రగతి ప్రదాత, జలయజ్ఞ సృష్టికర్త, అపరభగీరథునిగా ప్రజలచే కీర్తింపబడి
రైతు బాంధవునిగా రైతుల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించుకొన్న

డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారు

వెనుకబడ్డ కావలి నియోజకవర్గానికి చేయూతనందించి
గతంలో సమ్మర్ స్టోరేజి ట్యాంకును ప్రారంభించి కావలి పట్టణ ప్రజల దాహార్తి తీర్చారు.
ఇప్పుడు ఫైళ్లలో బూజు పట్టిన ఉత్తరకాల్వ పొడిగింపు ప్రతిపాదనకు మోక్షమిచ్చారు.
చినక్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయరు పనులకు శ్రీకారం చుడుతూ
కావలి పల్లెల్లో బంగారు పంటలు పండను మార్గం సుగమం చేస్తున్నారు.
ముఖ్యమంత్రిగా మీరు చేసిన, చేస్తున్న సహాయాలకు కావలీయులు రుణ పడి వుంటారు.



జూన్ 4తేది కావలిలో ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమం

ఉదయం 9గంటలకు కలిగిరి రాక. విద్యాశాఖ ఫైలాన్
ప్రారంభం - ఉత్తరకాల్వ పొడిగింపు - బ్యాలెన్సింగ్
రిజర్వాయరు శంకుస్థాపనలు - బహిరంగ సభ

మాగుంట శ్రీనివాసులురెడ్డి
పార్లమెంటు సభ్యులు, ఒంగోలు


మాగుంట పార్వతమ్మ
శాసన సభ్యులు, కావలి



కావలీయులంతా తరలి వచ్చి రాజశేఖరునికి జేజేలు చెప్పాలి

లాయర్ ఆహ్వానము

జూన్ 3, 2006






తే 03.06.06 ది శనివారం సాయంత్రం 6 గంటల 15 నిమిషాలకు
మాగుంట లే అవుట్, మెయిన్‌రోడ్, నెల్లూరు నందు నిర్మించిన

రూపా గ్రూప్

నూతన కార్యాలయ భవన ప్రారంభోత్సవం మరియు "లాయర్" వారపత్రిక
రజతోత్సవ కార్యక్రమాలలో మీరూ పాల్గొని మమ్ము ఆశీర్వదించవలసిందిగా
హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాం.



ఆంధ్రప్రదేశ్ ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు, మాన్యులు
డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి గారు
నూతన కార్యాలయ భవనాన్ని ప్రారంభించి
"లాయర్" రజతోత్సవ వేడుకలలో పాల్గొని
వెల అమూల్యమైనవి అందిస్తారు.



MAIN ROAD, MAGUNTA LAYOUT,
NELLORE - 524003
PH: 2323485, 2321088, FAX: 2335244
e-mail : roopagroup@yahoo.com,
visit us at : www.lawyerteluguweekly.com

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.